# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 28-03-2024 | సంపుటి: 17 | సంచిక: 18 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## డెబిట్‌కార్డులపై ఎస్‌బిఐ వాయింపు

**నిర్వహణ ఛార్జీలు భారీగా పెంపు**



ముంబయి,మార్చి27: దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బీఐ తమ డెబిట్‌కార్డు నిర్వహణ ఛార్జీలను సవరించింది. గరిష్ఠంగా రూ. 75 వరకు పెంచింది. కొత్త ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎస్‌బీఐ మిగతా 2లో..

## విహెచ్‌కు సిఎం రేవంత్ బుజ్జగింపు

**అండగా ఉంటానని హామీ**



హైదరాబాద్,మార్చి27: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావును సీఎం రేవంత్‌రెడ్డి కలుసుకుని బుజ్జగించారు. విహెచ్‌కు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల ఆయన ఖమ్మం లోక్‌సభ టికెట్‌ను ఆశించారు. మిగతా 2లో..

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై పారదర్శకంగా విచారణ జరగాలి

### అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వెల్లడి
### మరోసారి తీవ్రంగా అభ్యంతరం తెలిపిన భారత్
### అమెరికా దౌత్యవేత్తకు భారత్ నోటీసులు జారీ



న్యూఢిల్లీ,మార్చి27: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఇతర దేశాల జోక్యంపై భారత్ మరోసారి తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి.. కేజ్రీవాల్ అరెస్ట్ పై స్పందించారు. ఈ వ్యవహారంపై రిపోర్ట్స్ ను సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ కేసులో పారదర్శకంగా విచారణ జరగాలన్నారు. ఇలా అగ్రరాజ్యం స్పందించడంపై భారత్ అభ్యంతరం తెలిపింది. ఢిల్లీలోని అమెరికా దౌత్యవేత్తకు భారత్ నోటీసులు జారీ చేసింది. యూఎస్ రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనాను పిలిచి ఈ మిగతా 12లో..

## లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

న్యూఢిల్లీ,మార్చి27: లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజ్రీవాల్‌కు నిరాశే మిగతా 12లో..

# అష్టదిగ్బంధం..!

## కెసిఆర్ కుటుంబంపై ఈడీ కత్తి..!



- లిక్కర్ కేసులో కుమార్తె అరెస్ట్..!
- అత్యంత విశ్వసనీయులపై ఫోన్ ట్యాపింగ్ కేసు.!
- ఒకే రోజు రెండు కేసుల్లో సోదాలతో ఉక్కిరి బిక్కిరి.!
- అల్లుడు అనిల్ నీ ఏక్షణమైనా అరెస్టు చేయొచ్చని వార్తలు.!
- అవసరమైతే కెసిఆర్ కు నోటీసులు ఇచ్చి సాక్షిగా పిలిచే ఛాన్స్..??!
- లిక్కర్ పెట్టుబడుల్లో మూలాలు సంతోష్ రావు వరకు ఉన్నాయా??..!
- ఫోన్ ట్యాపింగ్ లో మరో బ్రాంచ్ గా పత్రిక అధిపతి.!
- ప్రభాకర్ రావు కుటుంబ సభ్యుల పాత్ర పై నిఘా !
- ఇప్పటికే పార్టీని విడుతున్న కీలక నేతలు.!
- మసక బారుతున్న బిఆర్ఎస్ ప్రభావం.!

**అధికారంలో ఉండగా అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడిన పాపం కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులను అల్లకల్లోలం చేస్తుంది. ముప్పేట జరుగుతున్న విచారణ సంస్థల దాడులతో కేసీఆర్ నిర్మించిన వ్యవస్థలని ఆయన కళ్ళముందే కుప్పకూలిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బిఆర్ఎస్ ప్రభావం మసకబారుతుంది. ఓవైపు పార్టీ నుంచి కీలక నేతలంతా జంప్ అవుతున్నారు. ఇంకోవైపు వరుసగా కేసులు చుట్టుముడుతున్నాయి. ఇప్పటికే కేసీఆర్ కుమార్తె కవిత అరెస్టు అయ్యారు. ఆమె భర్త అనిల్ కూడా అరెస్టు ?అయ్యే ఛాన్స్? ఉ ందనే ప్రచారం సాగుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ బంధువుల ఇళ్లపై దర్యాప్తు సంస్థలు సోదాలకు దిగాయి.**

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్
ప్రజా జ్యోతి, మార్చి 27

ఒకవైపు కవితను విచారించిన ఈడి ఆమె భర్త అనిల్ ఆర్థిక లావాదేవులపై గురి పెట్టింది. అనిల్ రావు సోదరి అఖిల వారి బంధువులైన మేక చరణ్ ఇళ్లలో సోదాలు నిర్వహించింది. లిక్కర్ పాలసీ ద్వారా వచ్చిన సొమ్ము ను పంజాబ్ గోవా ఎన్నికలకు ఎలా చేరవేశారనే ఆధారాల కోసం సోదాలు నిర్వహించారు. అధికారులు ఇదే క్రమంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను ఈడి సాక్షిగా కొన్ని ప్రశ్నలకు వివరణ అడిగేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తుంది.

కేజ్రీవాల్ విచారణ తర్వాత ఈ ప్రక్రియ కొనసాగునుందని అంటున్నారు. అల్లుడు అనిల్ తో పాటు ఆ రోజుల్లో నగదు సర్దుబాటు చేసిన సంతోష్ రావు అత్యంత సన్నిహితుడు శ్రీనివాసరావు కి సంబంధాలు ఉన్నట్టు అప్పట్లో ఈడి ఆరా తీసింది. ఇప్పుడు కవిత ఆమె భర్త అనిల్ అల్లుడు చరణ్ పాత్రలు కళ్ళ ముందు కనిపిస్తుండడంతో దర్యాప్తు మరింత ఆసక్తికరంగా మారుతుంది.

**ఫోన్ ట్యాపింగ్ లో ఇంకో లైన్ ను టచ్ చేస్తారా.!**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసి చట్ట విరుద్ధ పనులకు వాడిన లింకులు చాలానే ఉన్నాయి. విచారణలో ప్రణీత్ రావు చెప్పింది గోరంత మిగతా 12లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**బీజాపూర్ -సుక్మా సరిహద్దు ఎదురుకాల్పులు**
**ఆరుగురు మావోయిస్టులు మృతి**

బీజాపూర్,మార్చి27: ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఒక డిప్యూటీ కమాండర్ సహా ఆరుగురి నక్సలైట్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారని గుర్తించారు. బీజాపూర్ -సుక్మా సరిహద్దు బాసగూడ పోలీస్ స్టేషన్ మిగతా 12లో..



# ఎన్నికల బరిలోకి సానియా మిర్జా..?

### మాజీ ఎంపీ అజారుద్దీన్ ప్రతిపాదన!



- గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్న కాంగ్రెస్ హైకమాండ్ !!
- ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి
- కాంగ్రెస్ కమిటీలో ఎంపి స్థానాలపై తుది నిర్ణయం
- 8స్థానాలపై చర్చించనున్న నేతలు
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై ఉత్కంఠ
- తెరపైకి తీన్మార్ మల్లన్న పేరు
- మిగిలిన సీట్లను ఖరారు చేయనున్న కాంగ్రెస్

**సార్వత్రిక ఎన్నికల వేడి తెలంగాణకు బాగానే తాకింది. టికెట్ల ఎంపికలో పార్టీ నేతలు జాగ్రత్తగా వ్యవహరి స్తున్నారు. తాజాగా కాంగ్రెస్ తరపున సానియా మీర్జా హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ భేటీ అయ్యింది. ముఖ్యంగా తెలంగాణలోని అభ్యర్థులపై ప్రముఖంగా ఫోకస్ చేశారు. టికెట్ రేసులో ఇద్దరు ముగ్గురు నేతలు ఉండడం తో సర్వేలను దగ్గర పెట్టి ఎంపిక చేస్తున్నారు నేతలు.**

హైదరాబాద్,మార్చి27: తాజాగా అందుకున్న సమాచారం ప్రకారం కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సానియామీర్జాను కాంగ్రెస్ హైకమాండ్ దాదాపు ఓకే అయినట్టు ఢిల్లీ వర్గాల సమాచారం. ఆమె పేరును మాజీ ఎంపీ అజారుద్దీన్ ప్రతిపాదన చేశారని అంటున్నారు. సానియామీర్జా ఇమేజ్ కూడా కలిసివస్తుందని నేతల ఆలోచన. ఈ విషయమై కాంగ్రెస్ నేతలు సానియాతో చర్చించినట్టు పొలిటికల్ టాక్. ఈ సీటు నుంచి బీజేపీ తరపున డాక్టర్ మాధవీలత బరిలో ఉన్నారు. ఆమెకు ధీటుగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేసింది. సానియామీర్జా గురించి చెప్పనక్కర్లేదు. గత ప్రభుత్వంలో తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా మిగతా 2లో..



## హైదరాబాద్‌లో ఎపి ఆఫీసులకు ముగిసిన గడువు

### పదేళ్లు పూర్తవుతున్నందున కొనసాగింపు కదురకపోవచ్చు
### కొనసాగుతున్న ఏపీ ఆఫీసులు ఖాళీ చేయాల్సిందే

హైదరాబాద్,మార్చి27: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై జూన్ 2వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే పరిమితమవుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఇక్కడ కొనసాగుతున్న ఆఫీసులు, గెస్ట్ హౌస్ లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. లేదంటే కిరాయిలు కట్టాల్సిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. మిగతా 12లో..



## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

**15మంది అధికారుల చేతుల్లో ఎస్‌ఐబి**

హైదరాబాద్,మార్చి27: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్‌ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు ఎస్‌ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్‌ఐబీ నడిచింది. ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్‌ఐబీ నడిచింది. అదనపు మిగతా 12లో..

## తెలంగాణలో మరో కేసు సంచలనం

### సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులలో కుంభకోణం
### హరీష్‌రావు మాజీ పీఏ అరెస్ట్
### తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి

హైదరాబాద్,మార్చి27: తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు మిగతా 12లో..

## సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

**పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం**

సంగారెడ్డి,మార్చి27: సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి మిగతా 12లో..



## షోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే

### దుబ్బాక ఎన్నికల్లో మాఫోన్లు ట్యాప్‌చేశారు
### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### డిజిపికి ఫిర్యాదు చేసిన రఘునందన్ రావు



హైదరాబాద్,మార్చి27: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి బాధితుడిని తానేనని,. కేసీఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదని బిజెపి మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ఎన్నికల్లో నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారు..వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు డీజీపికి ఫిర్యాదు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అరెస్ట్ అయిన డిఎస్పీ చెప్పారని మీడియాలో వచ్చింది.. అప్పుడే నేను డీజీపికి ఫిర్యాదు చేశానని మిగతా 12లో..

# సంపాదకీయం

## మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు !

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమా నాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఎపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాలను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇడి రంగంలోకి దిగడం లేదు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి. తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండడు. ఇక కేజ్రీవాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్టను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజ్రీవాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢిల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢిల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురు గాలి తప్పదని భావించి ఉంటుంది. కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులుతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢిల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకోవచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని,

గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగాలాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్÷–ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు. అలాగే గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ వల్ల బీజేపీకి వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను బీజేపీలో చేర్చుకోవల్సివచ్చింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పార్టీ నేతలను అరెస్టు చేయడం, ప్రత్యర్థులపై ఏజెన్సీలను ప్రయోగించడం వంటి చర్యల ద్వారా తమ పార్టీ బలం పెంచుకోగలమని బీజేపీ నేతలు అనుకుంటే అది పొరపాటు కాగలదు. అక్రమార్కులను నిజంగానే లోపల వేస్తున్నదని గట్టిగా నమ్మిక వస్తే తప్ప బిజెపివన్నీ రాజకీయ ఎత్తుగడలుగానే ప్రజలు భావిస్తారు. అందువల్ల ఇలాంటి చర్యలకన్నా ప్రజలకు ఏం మంచి చేస్తే తమ వెంట ఉంటారో ఆలోచన చేస్తే మంచిది.

## చెన్నైలో ఎన్ఐఏ విస్తృత దాడులు

చెన్నై,మార్చి27: బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసును విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం చెన్నైలోని మూడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మార్చి 1న పేలుడు ఘటనలో ఇద్దరు అనుమానితులు చెన్నైలో మకాం వేసినట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వడంతో దాడులు ప్రారంభించారు. ఇప్పటికే కీలక నిందితుడిని గుర్తించిన కేంద్ర ఉగ్రవాద నిరోధక దర్యాప్తు సంస్థ అతడి ఆచూకీ కోసం గాలిస్తోంది. నిందితులు క్యాప్, మాస్క్ ధరించి ఉన్న విషయం తెలిసిందే. మార్చి 23న.. కర్ణాటకలోని తీర్థహళ్లి జిల్లా శివమొగ్గకు చెందిన కీలక నిందితుడు ముస్సావిర్ హుస్సేన్ షాజీబ్‌ను గుర్తించినట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. ప్రధాన నిందితుడిని గుర్తించేందుకు ఏజెన్సీ 1,000 సీసీటీవీ కెమెరాలను పరిశీలించింది. పేలుడు వెనుక శివమొగ్గ ఐఎస్ఐఎస్ మాడ్యూల్ హస్తం ఉండొచ్చని దర్యాప్తు సంస్థ వర్గాలు ముందుగా తెలిపాయి. అధికారుల సమాచారం ప్రకారం.. ఈ మాడ్యూల్‌కు చెందిన 11 మంది కర్ణాటకలోని తీర్థహళ్లిలో రాడికల్‌గా మారారు. ఆ తర్వాత వారు గత కొన్నేళ్లుగా దక్షిణ భారతదేశంలో తమ నెట్‌వర్క్‌ను విస్తరించారు.

# ఎన్నికల బరిలోకి సానియా మిర్జా..?

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించారు. ఆమెకు దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా ఖ్యాతి గడించారు. ఈ క్రమంలో ఆమె సేవలను పార్టీకి ఉపయోగించుకోవాలన్నది కాంగ్రెస్ పార్టీ ఆలోచనగా చెబుతున్నారు. 2003 నుంచి క్రీడాకారిణిగా ప్రస్థానం మొదలుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నారు. ముఖ్యంగా సానియా సోదరి అనంమీర్జా.. కాంగ్రెస్ సీనియర్ నేత అజారుద్దీన్ కోడలు కూడా. ఇక ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఒవైసీ బరిలో ఉంటున్నారు. దీంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి ఆయనకు గట్టి పోటీ ఎదురుకానుంది. బీఆర్ఎస్ నుంచి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ బరిలో ఉన్నారు. మరి చతుర్ముఖ పోటీలో గెలుపు ఎవరిదో చూడాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం , భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలలో దాదాపు ఆయా పార్టీల సీట్ల కేటాయింపు పక్రియ పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ బరిలో దిగారు. బీజేపీ నుంచి ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు, సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ పోటీ చేస్తున్నారు. దాంతో వీరిని ఢీకొట్టేందుకు కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి ఎవరు దిగనున్నారు అన్న విషయం కరీంనగర్‌లో ఉత్కంఠ రేపుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ స్థానంలో కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థిపై ఎటు తేల్చుకోలేకపోతుంది. ఈ క్రమంలో ముగ్గురు పేర్లను అధిష్టానం పరిశీలిస్తోంది. కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావు కుమారుడు రాజేందర్ రావు, హుస్నాబాద్



మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఐతే బీఆర్ఎస్, బీజేపీ నుంచి బలమైన అభ్యర్థులు ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానం తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పేరును తెరపైకి తెచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు ఎమ్మెల్యే అభ్యర్థుల కంటే ఎక్కువ ఉంటుంది. ఎంపీ టికెట్ వస్తే తీన్మార్ మల్లన్న ప్రచార ఖర్చులు భరించడానికి సిద్ధంగా ఉన్నారని పార్టీలో వినిపిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీకి ఈ తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీ అభ్యర్థి ఎంపీ బండి సంజయ్ కాపు సామాజికవర్గం కావడం అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో తీన్మార్ మల్లన్నను బరిలో నిలపాలని హస్తం పెద్దలు యోచిస్తున్నట్లు సమాచారం. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థులుగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు పేర్లు ప్రచారంలో ఉండగా.. కొత్తగా మరొకరి పేరు పార్టీ శ్రేణుల్లో చక్కర్లు కొడుతుంది. క్యూ న్యూస్ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయడం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. తీన్మార్ మల్లన్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం జోరందుకుంది. జర్నలిస్టుగా పలు సంస్థల్లో పనిచేసిన తీన్మార్ మల్లన్న గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోవడం తెలిసిందే. కాంగ్రెస్ నుంచి చివరగా పొన్నం ప్రభాకర్ 2009లో కరీంనగర్ ఎంపీగా గెలుపొందారు. అంతకుముందు కాంగ్రెస్ నేత 1984, 1989, 1991 లోక్ సభ ఎన్నికల్లో జువ్వాడి చొక్కారావు హ్యాట్రిక్ విజయాలు సాధించారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను పాతే దిశలో ప్రయత్నాలు జోరుగానే సాగుతున్నాయి. అయితే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్, మరోవైపు బిజెపి నుంచి బండి సంజయ్ అభ్యర్థులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చే వారి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీకి వెళ్లడంతో.. మిగతా ఎంపీ అభ్యర్థులపై అధిష్టానంతో చర్చించనున్నారు. మరి తీన్మార్ మల్లన్నకి కాంగ్రెస్ నుండి కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి టికెట్ వస్తే పోటీ ఆసక్తికరంగా ఉంటుందని నేతలు చెబుతున్నారు.

## డెబిట్‌కార్డులపై ఎస్‌బిఐ వాయింపు

మొదటిపేజీ తరువాయి..

వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం ప్రస్తుతం క్లాసిక్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై బ్యాంకు రూ.125 వసూలు చేస్తోంది. ఏప్రిల్ నుంచి దీన్ని రూ.200 చేసింది. యువ, గోల్డ్, కాంబో కార్డులపై ఇప్పుడు రూ.175 ఛార్జీ ఉండగా..




దాన్ని కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి రూ.250కు సవరించింది. అలాగే ప్లాటినం డెబిట్ కార్డు ఛార్జీని రూ.250 నుంచి రూ.325కు పెంచింది. ప్రైడ్, ప్రీమియం బిజినెస్ కార్డుపై రూ.350 వార్షిక నిర్వహణ ఛార్జీలను వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.425కు సవరించింది. కొత్త ఛార్జీలన్నింటికీ జీఎస్టీ అదనం.

## వీహెచ్‌కు సిఎం రేవంత్ బుజ్జగింపు

మొదటిపేజీ తరువాయి..

టిక్కెట్ తనకు దక్కే అవకాశం లేదని సమాచారం అందడంతో అలక బూనారు. గత కొన్నిరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఇటీవల మీడియా ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఎం.. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ



మహేశ్ కుమార్ గౌడ్‌తో మాట్లాడారు. బుజ్జగింపుల తర్వాత బుధవారం వి.హనుమంతరావును సీఎం వద్దకు తీసుకెళ్లారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. వీహెచ్‌కు అన్నివిధాలా అండగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణలోని 17 నియోజకవర్గాలకుగాను ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్.. మిగిలిన 8 మందిని బుధవారం ఎంపిక చేయనుంది.

# యువత కోసం 20లక్షల ఉద్యోగాలు

- అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు
- ఎన్నికలు రావడంతో తాడేపల్లి దాటి వస్తున్న ముసుగు వీరుడు
- అన్ని రాష్ట్రాల సిఎంల ఆస్తి..ఒక్క జగన్ వద్దే ఉంది
- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ఎన్నికల పొత్తులు
- జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా చేసిందేమీ లేదు
- పుత్తూరు, నగరి ప్రజాగళం సభల్లో చంద్రబాబు విమర్శలు

చిత్తూరు,మార్చి27 : యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి.. ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచారసభలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి వచ్చాక .. 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.'చదువుకున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో.. పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మేం ప్రారంభిం చామనే అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న



క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ భాజపానే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన.. వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలని అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌ను ఓడించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా.. తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాది అని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మార్చే తేదీ మే 13. జగన్ అహంకారం కూలిపోయి, తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొట్టేది ఆ రోజే. సొంత తోబుట్టునే అవమానించిన రాక్షసుడు జగన్. మహిళను బాధపెట్టిన ఎవరూ బాగుపడలేదని వైఎస్ జగన్‌పై చంద్రబాబు ధ్వజమెత్తారు. పన్నుల భారం లేని పరిపాలన అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ప్రజల్ని గొర్రెలను కొన్నట్టుగా కొని ఇష్టానుసారం చేశారని, ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని పంచ్‌లు వేశారు. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన పెత్తందారు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను రద్దు చేసిన పెత్తందారుడు జగన్. దళితుడిని చంపి ఇంటికి పంపిన వారితో కులికే పెత్తందారుడు జగన్. అలాగే నగరి ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆర్కే రోజాపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పదవి ఇస్తామని రూ.40 లక్షలు తీసుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. నగరి నియోజకవర్గంలో అడుగడుగునా అరాచకం రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక దోపిడికి అడ్డూ అదుపు లేదన్నారు. చివరికీ మట్టిని కూడా వదలడం లేదని చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాను ప్రకాష్ ప్రజలు మెచ్చిన నాయకుడని చంద్రబాబు ప్రశంసించారు. ప్రజలు కోరడంతో టికెట్ ఇచ్చానని వివరించారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడుని తలపించేలా భాను ప్రకాష్ ప్రజా సేవ చేస్తారని వివరించారు. భానుని ఆ విధంగా తయారు చేస్తానని చంద్రబాబు జనాలకు వివరించారు. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడు కుమారుడు భాను ప్రకాశ్ అనే సంగతి తెలిసిందే. పవర్ రూములకి 400 యూనిట్ల కరెంట్ ఇస్తాం అని చెప్పి సీఎం జగన్ మాట తప్పారని చంద్రబాబు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు 500 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీనిచ్చారు. పవర్ లూమ్ కార్మికులకు 5 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తామని వివరించారు. నింద్ర షుగర్ ఫ్యాక్టరీ తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నగరిలో పారిశ్రామిక వాడను తీసుకొస్తామని ప్రకటించారు. టెక్స్ టైల్ పార్క్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఉద్యోగం కోసం ఇక్కడి నుంచి చెన్నై వెళ్లే పరిస్థితి ఇకపై ఉండదని చెప్పారు. నగరికి నీళు తీసుకొచ్చే వేణుగోపాల సాగర్ హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. నగరి పుత్తూరులో సమ్మర్ స్టోరేజ్ పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి

ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం
తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్న జగన్

అమరావతి,మార్చి27 ): వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. బస్సు యాత్ర వేంపల్లి ,వీరపునాయునిపల్లి, ఉరుటూరు, యర్రగుంట, సున్నపురాళ్ల పల్లి మీదుగా నిర్వహించి ప్రొద్దుటూరులో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి క్రాసింగ్ మీదుగా ఆళ్లగడ్డకు చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. గత ఎన్నికల కు ముందు



ప్రతిపక్ష నేతగా అనేక హామీలను సీఎం జగన్ ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో ఓటడగనని అప్పుడే చెప్పారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేయకున్నా ఓటడగబోనని తెలిపారు. సీపీఎస్ ను వారంరోజుల్లో రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి.. జీపీఎస్ ను తెచ్చి ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో జగన్ ఉంచారు. వైసీపీకి 25కు 25 ఎంపి సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా సాధించి తీరుతాం అన్నారు. రాజ్య సభ సీట్లు కలుపుకుంటే అంతకు మించి ఇచ్చినా హోదా ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక హోదా విషయంలో వినతి పత్రాలకు మాత్రమే జగన్ పరిమితమయ్యారు మినహా కేంద్రం మెడలు వంచిందీ లేదు.. హోదా అడిగిందీ లేదు. కాళ్లు, గెడ్డాలు పట్టుకోని హోదా కోసం బతిమాలగలం... తప్ప కేంద్రాన్ని ఎదిరించలేం అంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం అప్పట్లో టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని పదే పదే ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు హోదా అంశంపై జనానికి జగన్ ఏం చెపుతారంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. నేటికీ విశాఖ రైల్వే జోన్‌పై జగన్ నోరు మెదపిన పాపాన పోవడం లేదు. పోనీ అధికారంలోకి వచ్చాక ధరలను అలాగే ఉంచారా? అంటే అదీ లేదు. నిత్యావసరాల నుంచి విద్యుత్ చార్జీలు, బస్సు టికెట్ రేట్లను అనేక సార్లు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలను స్థిరీకరిస్తామని ఆఖరుకు జగన్ చేతులెత్తేశారు. పైగా మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పారు. అది జరగకపోగా.. జే బ్రాండ్‌ల పేరిట సొంతంగా మద్యాన్ని తయారు చేసి మరీ జనాన్ని మత్తులో ముంచేశారు.

CHANGE OF NAME
My son **DASARI TARAKA KRISHNA SAI SAMPATH**, S/o DASARI VEERABHADRA RAO, Age : 15 Years, R/o Plot No 381, Sujatha Sarovar, Flat No 302, Ayyappa Society, Madhapur, KV Rangareddy, Telangana-500081, due to parental mistake in Aadhar & Date of Birth Certificates. I want my sons name to be changed as **SAI SAMPATH DASARI** for all future records.

## కాంగ్రెస్ కార్యకర్త వివాహానికి హాజరైన ప్రముఖ న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి, సారంగాపూర్ జడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి.



నిర్మల్ మార్చి 27( ప్రజాజ్యోతి )


బుధవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు నిర్మల్ మండలంలోని వెంగ్వ పేట్ గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్మల్ మండలం వెంగ్వ పెట్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త రాసాం శంకర్ వివాహ నికి ప్రముఖ న్యాయ వాది అల్లూరి మల్లారెడ్డి , సారంగాపూర్ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లు కలిసి నూతన వదు వరులను ఆశీర్వాదించినరు వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, సారంగాపూర్, నిర్మల్ మండలల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లు సాక్ పెల్లి సురేందర్,, ఎంబరి గంగాధర్,యూత్ కాంగ్రెస్ గడ్డం నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగం పెల్లి అరుణ్ కుమార్, ఎస్.కె సలీమ్ పాల్గొన్నారు

## పలు వివాహాలకు హాజరైన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



నిర్మల్ మార్చి 27( ప్రజాజ్యోతి )

బుధవారం రోజున నిర్మల్ జిల్లాలోని, నిర్మల్ పట్టణంలోని సాగర్ కన్వీక్షన్ లో లోలం మాజీ సర్పంచ్ కుమారుడు రాహుల్ గౌడ్ వివాహానికి మరియు సారంగాపూర్ మండల మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మీ రాజేశ్వర్ ల కుమారుడు



వివాహానికి నిర్మల్ మండలం వెంగ్వ పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రసం శంకర్ వివాహానికి లక్ష్మణ చందా గ్రామం లో అలాగే పెళ్లి వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు వెంట నిర్మల్ మండలం మాజీ ఎంపీపీ సా ద సుదర్శన్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాజుల రవి, ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆర్కే ఓసిలో హౌస్ కీపింగ్ కాంట్రాక్టు ఒప్పందం కొనసాగించాలి



రామకృష్ణాపూర్, మార్చి 27, ప్రజాజ్యోతి

ఆర్కే ఓసి లో హౌస్ కీపింగ్ కాంట్రాక్టు ఒప్పందం ఓసి ఉన్నంతకాలం కొనసాగించాలని ఆర్కెపి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పని మీదనే 11 మంది కార్మికులు గత 13 సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతున్నారని, ఆర్కెపి ఓసి గనిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు ఈ కాంట్రాక్ట్ పని ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఆర్కే ఓసి గని మేనేజర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, ఏఐటీయూసీ కార్యకర్తలు మిట్టపోషం, బాలరెడ్డి, గోవర్ధన్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## 'ఈటల రాజేందర్'తో మర్యాద పూర్వక కలియక



మౌలాలి, మార్చి 27, (ప్రజాజ్యోతి) :

మల్కాజిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ని బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని గీతానగర్ కు చెందిన "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ అసోసియేషన్" సీనియర్ ఫ్యాకల్టీ కానుగంటి పురు షోత్తం మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన, ఈటల ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మేకల మోహన్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి పార్టీ 370 మంది ఎంపీల గెలుపుతో మూడవసారి అధికారం లోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరి నియోజక వర్గం బిజెపి అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను ప్రకటించ డం హర్షనీయమన్నారు. ఎంపీగా ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ, వేణు, జగదీశ్, పద్మ పాల్గొన్నారు

### అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27 (ప్రజా జ్యోతి)





అసెంబ్లీ నియోజక వర్గాల వారీ గా పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు చే య ను న్నట్లు జిల్లా ఎన్నిక ల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదిలా బాద్ పార్ల మెంట్ నియో జకవర్గ పరిధి లోని ఆదిలాబాద్, బోథ్,నిర్మల్, ముధోల్, ఖానాపూర్ , ఆసిఫా బాద్, సిర్పూర్ టి అసెంబ్లీ సె గ్మెంట్ల పరిధిలోని ఎలక్షన్ కమి షన్ ఆఫ్ ఇండియా జనరల్ ఎలక్షన్ లోక్ సభ 2024 ఎన్ని కలకు సంబం ధించి జిల్లా కలెక్ట రేట్ సమావేశ మందిరంలో కో ఆర్డినేషన్ మీటింగ్ జిల్లా పాల నాధికారి రాజర్షి షా ఏ ఆర్ఓస్, ఎస్ డి పి ఓ. లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలో మొత్తం పోలిం గ్ కేంద్రాలు 2111 ఏర్పాటు చేయడం జరిగిందని, బ్యాలెట్ యూనిట్స్ 2638, కంట్రోల్ యూనిట్స్ 2638, వివి పాట్స్, 2908 మొబైల్ కనెక్టివిటీ 2039 షాడో పోలింగ్ కేంద్రాలు సిర్పూ ర్ 11 , ఆసిఫాబాద్ 28, ఖానా పూర్ 9, ఆదిలాబాద్ 9, బోథ్ 14, నిర్మల్ 1, ముదోల్ 0, మొ త్తం 72.ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో జరిగే పా ర్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్వ హించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్య తతో పని చేయాలని, వారికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏఆర్ ఓ ల ను ఆదేశించారు.పోలింగ్ విధుల కొరకు నియ మించిన సిబ్బందికి వచ్చేనెల ఏప్రిల్ 3, 4 తేదీలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్ష ణ తో పాటు ఫామ్ 12 డి కౌం టర్ ఏర్పాటు చేయాలని , ఎన్ని కల విధుల్లో ఉన్న ప్రతీ ఒక్కరు ఫారం 12డి ఉపయోగించు కో వాలని అన్నారు. ఏఆర్ ఓ లుపోలింగ్ కు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతీది దగ్గరుండి పర్యవేక్షిం చాలని, ఎలాంటి సమస్యలు తలెత్త కుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో సివిల్ వర్క్స్ ఏమైన ఉంటే కం ప్లీట్ చేయాలని, స్ట్రాంగ్ రూ మ్, టేబుల్స్, బందోబస్తు తది తర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సెక్టరల్ అధికారులకు టిం వైస్ గా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఎంటర్ స్టేట్ సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లా వ్యా ప్తంగా ఆరు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు రెండు, అంతర్ జిల్లా చెక్ పోస్టుల ను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, అదేవిధం గా ప్రజలలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఫ్లా గ్ మార్చులు నిర్వహిస్తూ ప్రజల కు అవగా హన కల్పిస్తూ చైత న్య పరచడం జరుగుతుందని, ఎటువంటి సిగ్నల్ వ్యవస్థ లేనటువంటి షాడో పోలింగ్ స్టేషన్ ప్రాంతాలను గుర్తించి కమ్యూని కేషన్ వ్యవస్థను పటిష్టం చేసే లా విహెచ్ఎఫ్ సెట్లను ఉప యోగించాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్లో, స్ట్రాంగ్ రూ ముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఇతర రాష్ట్రాల పోలీస్ సిబ్బందితో సమన్వయం కోసం ఇంటర్ స్టేట్ బోర్డింగ్ జిల్లాలతో మీటింగ్ లను నిర్వ హించడం జరిగిం దన్నారు. బార్డర్లో ఉన్న పోలీ స్ సిబ్బందితో ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ సమాచార వ్యవస్థని పటిష్టం చేయడం జరిగిందని తెలి పారు. ఈ సమావేశంలో ఐటీ డీఏ పీఓ ఖుష్బూ గు ప్తా, ఆసి ఫాబాద్, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ట్రైనీ కలె క్టర్ వికాస్ మహ తో, నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మ ద్, అది లాబాద్ అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, అదిలాబాద్, నిర్మల్, కోమురంభీం ఆసిఫాబాద్, ఏఎస్ పి, డిఎస్పీ, పోలీస్ సిబ్బంది, ఆర్డీఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొ న్నారు.



# మరో మారు మల్కాజిగిరి లో 'కాంగ్రెస్' ను గెలిపించండి



### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి, మార్చి 27, (ప్రజాజ్యోతి) :

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల పాలన లోనే ఆరు గ్యారెంటీ పథకాల ను అమలు చేసి చూపించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్టింగ్ సీటు మల్కా జిగిరి లోక్ సభ స్థానంలో ప్రతి ఒక్కరూ ' హస్తం' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధి లోని స్వాగత్ గ్రాండ్ హెూటల్ బ్యాంకెట్ హాల్ లో యునైటెడ్ కాలనీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో వివిధ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులతో ఏర్పా టు చేసిన ఆత్మీయ సమ్మే ళనానికి ఆయన కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నీ సీఎం రేవంత్ రెడ్డి దశల వారీగా అమలు చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథ కాలను విజయవంతంగా అమలు చేస్తుండటంతో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజ లు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చే మంచి అవకాశం మల్కా జిగిరి లోక్ సభ నియోజక వర్గం ప్రజలకు దక్కింద న్నారు.కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. 6 గ్యారెంటీ పథకాలు అమలు తీరును చూసి, రానున్న మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. తనను గెలిపిస్తే మల్కాజిగిరి నియోజక వర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నేత లు బి కే శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, మౌలా లి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, మదర్, ఫారూక్, యూస ఫ్, ఎల్లం, వెంకటేష్,మంద భాస్కర్, సంతోష్ రాందా స్, ఫెడరేషన్ అధ్య క్షుడు చుంకు శ్రీనివాస్, వంశీ మోహన్, లోహిత్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారా య ణ,దశరద్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు



# తప్పుడు ప్రకటనలో తప్పుదోవ పట్టిస్తున్నారు

**అధికార పార్టీ నేతల మన్ననలు పొందెందుకు**

**తలవంపులు తెచ్చుకుంటున్న పోలీసులు**

**తప్పుడు పత్రికా ప్రకటనలు చేస్తూ**

**పాత్రికేయులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారు**

**పోలీసులు ఇస్తున్న తప్పుడు పత్రికా ప్రకటనలపై**

**పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల**

**భవాని ధ్వజం**

ప్రజాజ్యోతి మార్చి 27(చెన్నూరు)



చెన్నూరు పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు అందిస్తూ, పాత్రికేయులను పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఐదు రోజుల క్రితం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేయగా, ఎనిమిది మంది మహిళలపై కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ఎదుట 5లక్షల పూచికత్తుతో బైండొవర్ చేసినట్లు సిఐ రవీందర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేసినందుకు కేసు నమోదు చేసినప్పటికీ, వారిని తహసీల్దార్ ఎదుట బైండొవర్ చేయలేదని నిరసనలో పాల్గొన్న బాధిత మహిళ పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని పేర్కొనగా, తప్పుడు పత్రికా ప్రకటనల ఉదంతం వెలుగులోకి వచ్చింది. త్రాగునీటి వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తే, త్రాగునీటి సమస్య తీర్చకపోగా, ఎమ్మెల్యే తమపై అక్రమ కేసులు నమోదు చేయించి, బోగస్ బైండొవర్ పత్రికా ప్రకటనలు విడుదల చేసారని ఆమె ఆరోపించారు. స్థానిక సిఐ అధికార పార్టీకి కొమ్ము కాస్తూ, అమా యక ప్రజలను అక్రమ కేసులు బణాయిస్తూ వారి ఉసురు తీస్తున్నాడని ఆమె ఆరోపించారు. ఇప్పుయికైనా పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు ఇవ్వడం మాని, అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందెందుకు అమాయకులపై తప్పుడు కేసులు బణాయిస్తూ తలవంపులు తెచ్చుకోవద్దని పోలీసులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్, చెన్నూరు డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్ పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ఫీజులను తగ్గించాలి

నేరడిగొండ మార్చ్ 27 (ప్రజాజ్యోతి) :



రాష్ట్ర ప్రభుత్వం టెట్ అభ్యర్థులతో, చెప్పింది ఒకటి చేసేదొకటిగా గెలిచిన వంద రోజుల్లోనే, నిరుద్యో గుల జీవితాలతో ఆడుకుంటుందని, అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు తక్కువ ఫీజులతో పరీక్షలు నిర్వహి స్తామని చెప్పి అధికారం చేతికందాక రేవంత్ రెడ్డి, ప్రభుత్వం మాట తప్పిందని, పెంచిన టెట్ అర్హత ఫీజు నిదర్శనమని,నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, బుధవారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాబ్లె సంతో ష్ సింగ్ ఒక ప్రకటనలో దుయ్యబట్టారు, తక్షణమే ప్రభుత్వం వెంటనే దిగివచ్చి అర్హత ఫీజును తగ్గించి నిరుద్యోగుల జీవితాలు వెలుగులు నింపాలని, లేనియెడల నిరుద్యోగులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 'ఈటల' గెలుపు... మల్కాజిగిరి అభివృద్ధి కి మలుపు

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, మార్చి 27, (ప్రజాజ్యోతి)



:ఈటల' గెలుపు... మల్కాజిగిరి అభివృద్ధి కి మలుపు అనిమౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. త్వరలో జరగబోయే మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆమె, మౌలా లి డివిజన్ పరిధిలోని పీబీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇంటి ఇంటికి వెళ్లి 'కమలం' గుర్తుకు ఓటు వేసి, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ...కేంద్రంలో మూడవ సారి కూడా బీజేపీ ప్రభు త్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. దేశం బాగుండాలి అంటే బిజెపి మరో మారు అధి కారంలోకి రావాలన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి చెందాలంటే 'ఈటల రాజేందర్' భారీ మెజారిటీ తో గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ అనిపెద్ది సాయిబాబు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శీను యాదవ్, శివ,వెంకటేష్, లింగరావు,కిరణ్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో టాలీవుడ్ సినీ ప్రేమజంట ప్రేమ వివాహం

**హీరో సిద్ధార్థ్ హీరోయిన్ అతిథి రావు ఒక్కటయ్యారు**

**వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం ఆలయంలో పెళ్లి**

**మిత్రులు, సన్నిహితుల సమక్షంలో ఒక్కటైనా జంట**

**-వనపర్తి చివరి సంస్థానధీశులు రాజారామేశ్వర్ రావు మనువరాలే అదితి హైదరీ రావు**

**తన పూర్వీకులు నిర్మించిన ఆలయంలోనే రహస్య వివాహం**



వనపర్తి ప్రతినిధి, మార్చి 27(ప్రజాజ్యోతి): వనపర్తిలో టాలీవుడ్ సినీ ప్రేమ జంట ప్రేమ వివాహంతో ఒకటయ్యారు. చాలా కాలంగా ప్రేమలో ఉన్న టాలీవుడ్ హీరో సిద్ధార్థ్, హీరోయిన్ అదితిరావు హైదరీ బుధవారం వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలోని రంగనాథ స్వామి ఆలయంలో రహస్యంగా వివాహం చేసుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో వారు పెళ్లి చేసుకొని ఏడడుగులు వేశారని తెలుస్తోంది. తమిళనాడుకు చెందిన పురోహితులు వీరి పెళ్లి తంతును సంప్రదాయబద్ధంగా జరిపించారు. కాగా వివాహం తంతు పూర్తయ్యే వరకు ఆలయంలోకి మీడియాను, స్థానికులను, ఇతరులు ఎవరిని అనుమ తించకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసుకున్నారు. పెళ్లి ఫోటోలు బయటకు రాకుండా ఆలయ కమిటీ సభ్యుల సెల్ ఫోన్లను సైతం లోపలికి అనుమతించలేదని సమాచారం. కాగా వనపర్తి చివరి సంస్థానాధీశులు రాజా రామేశ్వర రావు మనుమరాలే అదితి రావు హైదరీ కావడం విశేషం. అలాగే శతాబ్దాల క్రితం వనపర్తి సంస్థానాధీశులు కట్టించిన రంగనాథ స్వామి ఆలయంలోనే సిద్ధార్థ్, అదితిల వివాహం జరగడం మరో విశేషం. అయితే వీరి పెళ్లికి సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. అలాగే వీరి పెళ్లి ఫోటోస్ కూడా ఇంకా బయటకు రాలేదు. సిద్ధార్థ్, అదితి కలిసి మహా సముద్రం చిత్రంలో నటించారు. ఈ చిత్రీకరణలో ఏర్పడిన పరిచయమే ఆ తర్వాత ప్రేమగా మారిందని తెలుస్తోంది. వీరిద్దరికీ రెండో వివాహం అని తెలుస్తోంది. తన చిన్ననాటి స్నేహితురాలు మేఘనను పెళ్లి చేసుకున్న సిద్ధార్థ్ 2007లో ఆమెకు విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి సిద్ధార్థ్ ఒంటరిగానే ఉంటున్నాడు. అలాగే అదితికి కూడా ఇది సెకండ్ మ్యారేజ్. గతంలో సత్యదీప్ మిశ్రాను వివాహం చేసుకుంది. అతడితో 2012లో విడాకులు తీసుకుంది. తెలుగులో వి, సమ్మోహనం, అంతరిక్షం వంటి చిత్రాల్లో అదితి నటించింది. ప్రస్తుతం ఆమె సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కింస్తున్న హీరామండిలో నటిస్తుంది.

# వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- తాగు నీటి వృధాను అరికట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**




వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజా జ్యోతి): వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో తాగునీటి సమ స్య, ఉపాధిహామీ పనుల పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరం ఉందన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవడం అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకుని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సిబ్బంది ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలో 3 రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు క్షేత్ర స్థాయి లో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థ లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా, తాగు నీటి వృధాను అరికట్టి, నీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ లు, గ్రామపంచాయతీల్లో నీటి వనరులు, సరఫరా వ్యవస్థలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యుఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు బోర్డులు రాయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**లేబర్ మొబిలైజేషన్ పెంచాలి**

ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉందని కారణాలపై నివేదిక సమర్పించాలని సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, షేడ్ నెట్స్ ఏర్పాటు చేయా లని ఆదేశించారు. ప్రతి వారం సకాలంలో మస్టర్ పూర్తి చేసి సమయానికి కూలి డబ్బులు అందే విధంగా చూడాలని, నిర్లక్ష్యంగా బాధ్యతా రహితంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. నర్సరీలలో, హరితారంలో నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించి రక్షించాలని ఆదేశం చారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిం చాలని, ఫాగింగ్, బ్లీచింగ్ చేస్తూ దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.డి డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి , మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్మోహన్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, ఎపి.ఒ లు, డి. ఈ లు, ఎ.ఈ లు పంచాయతీ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబు అయిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల

# ఎన్నికల పోలింగ్ కేంద్రం




వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజాజ్యోతి): మార్చి 28న గురువారం జరగబోయే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో 4వ నెంబర్ పోలింగ్ కేంద్రం సకల సౌకర్యాలతో సిద్దమైంది. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. 218 మంది ఓటర్లలో కూడిన 4వ నెంబర్ పోలింగ్ కేంద్రం లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపా యాలను కలెక్టర్ పరిశీలిం చారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, అను మతి లేని వ్యక్తుల్ని పోలింగ్ కేంద్రం పరిసరాల్లో అను మతించవద్దని అధికారులను ఆదేశించారు. అద నపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, ఎన్ని కల సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

# పెద్ద ఎత్తున బిజెపిలో చేరిక



వనపర్తి టౌన్, మార్చి 27(ప్రజా జ్యోతి): వనపర్తి బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో చిన్నగుంటపల్లి గ్రామం వనపర్తి మండలానికి సంబంధించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన లక్ష్మయ్య యాదవ్ సమన్వయంతో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వివిధ పార్టీల నాయకులు కె.చిన్నయ్య, బి.విష్ణు, టి.పవన్ జి.మల్లేష్, జి.నరసింహ, జి.రమేష్, ఏ.శేఖర్,మహేష్, పి.బాలకృష్ణ, కే.తిరుపతి, భరత్, ఏ.భగవంతు, జయంత్, ప్రవీణ్, పి.కార్తీక్,పి.శివ, అమరేందర్, కే.స్వామి, ఏ. రాజు, కుమార్ ,ఎం.రాజవర్ధన్, జి. ఆంజనేయులు, కే.రాజు, జె. బాలరాజు ఈ. వంశీ ,డి.బాల్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గున్న లక్ష్మి కాంత్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మన లక్ష్యం నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను వనపర్తి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో, గెలుపులో ప్రధాన భాగస్వామ్యం కావాలని కోరారు. అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని, మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రాబోతున్నదనీ ధీమా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ లో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించినట్లయితే నియోజకవర్గంలో చేయవలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకోవడానికి మనకు ఏకైక అవకాశమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నుండి సర్పంచులు, ఎంపిటీసీల/ జెడ్పిటిసి, సింగిల్ విండోలలో నాయకులను తయారు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే విధంగా జడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని దానిని అందరూ ఉపయోగి ంచుకొని ఉపాధిని చేకూర్చుకోవాలని యువకులు పెద్ద మొత్తంలో బిజెపికి మద్దతు తెలపాలని వారు కోరారు. పార్టీ అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ.. బిజెపి గతంలో కౌన్సిలర్ స్థాయి నుంచి ఈరోజు పార్లమెంటు సెగ్మెంట్ను గెలిచే స్థితి వరకు చేరుకున్నందున, గెలుపు అతి దగ్గరలో ఉందని దీనికి కార్యకర్తలు అందరూ నిరంతరం కృషి చేసి భరత్ ప్రసాద్ కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, దాసరాజు ప్రవీణ్, మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల దేవేందర్, వాకిటి సుదర్శన్, జైపాల్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు మధు సూధన్ రెడ్డి, మేడమోని కుమార్, కరుణాకర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తమ విధులు పట్ల పూర్తి అవగాహన,సమన్వయంతో పనిచేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజాజ్యోతి): సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు తమ విధులు పట్ల పూర్తి అవగాహన కలిగివుండి సమన్వయంతో పనిచేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి లోని ప్రజావాణి హాల్లో ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సెక్టార్ అధికారులు ప్రతినిధులని వారు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే ఎన్నికలు అంత సజావుగా ప్రశాంతంగా పూర్తి అవుతుందన్నారు. అందుకే సెక్టార్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ స్థానిక వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకోవడం, రూట్ సరిగ్గా అర్థం చేసుకోవడం స్థానిక సమస్యలను ఆకళింపు చేసుకొని ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద చలువ నీడ



ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రమేష్ రెడ్డి సెక్టార్ ఆఫీసర్లకు వారి బాధ్యతల పై అవగాహన కల్పించారు. త్వరలోనే పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెక్టార్ అధికారులు పోలీస్ సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# నిజమైన దళితులకు న్యాయం చేయాలి

**- హిందూ వాహిని వనపర్తి జిల్లా**



వనపర్తి టౌన్, మార్చి 27 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా లో నిజమైన దళితు లకు బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం చేయాలనీ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు సీని యర్ అసిస్టెంట్ కు హిందూ వాహిని అధ్వర్యంలో వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీ నర్ నంద కుమార్ మాట్లాడు తూ.. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి జరగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందనీ కాని కొంత మంది వేరే మతంలోకి మారి రాజకీయ నాయకుల అండదండలతో అన్ని పథకాలను పొంది పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తూన్నారనీ ఆరోపించారు. దాని వల్ల నిజమైన హిందూ ఎస్సీ (మాల, మాదిగ)లకు ప్రభుత్వ ప్రతిఫలాలు అందక అన్యా యం జరుగుతుందనీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత మహనీయుడు భీమ్ రామ్ అంబేద్కర్ విధి విధానాలతో బలహీన వర్గాలకు న్యాయం చేకూరాలని వారిని అభివృద్ధి చేయాలని తపన తో రిజర్వేషన్ లతో రాజ్యాంగాన్ని నిర్మాణం చెస్తే కొంత మంది సొంత లాభం కోసం మాత్రమే లబ్ధి పొంది నిజమైనా ఎస్సీ కులానికి చెందిన వాళ్ళకి మోసం చేస్తున్నారనీ విమర్శించారు. కావు న మతం మారిన వారికి బిసి- సి సర్టిఫికె ట్లు మంజూరు చేయాలని అలా చేయడం ద్వారా నిజమైన దళితులకు బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం చేకూరుతా యని హిందూ వాహిని తరపున కోరుతున్నామని తెలిపారు. అంతే కాకుండా ఎస్సీ కులం పేరిట తీసు కున్న లోన్ లను రద్దు చేయాలని నిజమైనా దళితులను న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ చరన్, సాయి, మూర్తి నిలేష్, వినయ్, అర్జున్, కార్తిక్ తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిక



మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 27. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం పల్లెపాడు గ్రామ ఎంపీటీసీ ఈదమ్మ కాంగ్రెస్ పార్టీ లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా అలంపూర్ మాజీ శాసనసభ్యులు.. మరియు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ సమక్షంలో హైదరాబాద్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఈదమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితురాలై పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి గౌరవ స్థానం ఇస్తుందని నాయ కులు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవపాడు మండల అధ్యక్షుడు యం జగన్ మోహన్ నాయుడు,పల్లేపాడు వలందర్, అలంపూర్ మండలం అధ్యక్షుడు అడ్డాకుల రాము, అలంపూర్ ఇస్మాయిల్, గద్వాల శంకర్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హీరో రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు

**- రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం**

**- రామ్ చరణ్ యువత జిల్లా గౌరవాధ్యక్షులు ముకుంద నాయుడు**



వనపర్తి టౌన్, మార్చి 27 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో రామ్ చరణ్ యువత మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు అలాగే జనసేన పార్టీ పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేస్తం ఫౌండేషన్ రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ జరిపి తమ అభిమాన నటుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ యువత జిల్లా గౌరవ అధ్యక్షులు ముకుంద నాయుడు మట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ మార్గంలో వారి సిద్ధాంతాలను సామాజిక సేవా స్ఫూర్తి కలిగి సేవా మర్గంలో నడుస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. అందరూ ఆదర్శప్రాయంగా నిలవాలని యువత రక్త దానం చేయడం వలన కలిగే ఉపయోగాలను అందరికీ తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువత అధ్యక్షులు జి. బాలక్రిష్ణ , ఉత్తేజ్ , శ్రీనివాసులు, %=%.కృష్ణ, కురుమూర్తి, హేమవర్ధన్, స్వామి, అఖిల్, చక్రి, రాజేష్, అనిల్, జానకి రాముడు, మహేష్, నరేష్, మద్దిలేటి, రాఘవేంద్ర, సంజీవ్, జనార్ధన్, వేణు, కిట్టి తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని సిద్ధంగా ఉంచాలి

**: జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు**



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 27 : యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించేందుకు జిల్లాలో 64 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని తన ఛాంబర్లో ఆయన మాట్లాడు తూ, ఏప్రిల్ 4వ తేదీన జిల్లాలో మొదటి విడతగా 32 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గద్వాల మండలంలో - 18, గట్టులో- 5, కేటిదొడ్డి - 9, మొత్తం 32 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ ున్నట్లు తెలి పారు. మిగిలిన 32 కేంద్రాలను ఏప్రిల్ 10న రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో - 43, పిఏసియస్ ఆధ్వర్యంలో - 21 కేం ద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని, ఎలాం టి ఇబ్బందులు కలగకుండా సజావుగా సేకరించడం జరుగుతుందన్నారు. ఐకేపీ, పిఏసియస్ ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు కలెక్టర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరి %ూ%- గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203/- సాధారణ రకానికి, క్వింటాలుకు రూ. 2183/- రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధర లభించాలంటే రైతులు తప్పని సరిగా ధానా ్యన్ని ఆరబెట్టి తేమ శాతం 17 కు తక్కువ ఉండేటట్లు చూసుకోవా లన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తప్పకుండా తమ వెంట బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకురావా లన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా నందిన్నే, ఇర్కిచెడ్, బల్గెర , ర్యాలంపాడు, సుంకేసుల, పుల్లూరు, బైరాపురంల వద్ద ఏడు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలియజేశారు.

# ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలి

**జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**






**భూపాలపల్లి బ్యూరో మార్చి 27 (ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పి కిరణ్ ఖరే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు సమర్దవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్టలలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే, ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి, కాటారం చిట్యాల, మహాదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్,జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

*** డీఎస్పీ సంపత్ రావు**



**మొగుళ్లపల్లి, మార్చి 27(ప్రజాజ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ప్రజలు, రాజకీయ నాయకులను కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఒక వర్గాన్ని, వ్యక్తులను లేదా పార్టీలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దువ్వ రాజు



**రేగొండ (గోరి కొత్తపల్లి)** మండల కేంద్రం లో నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాళ్లు విరిగాయి.వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న గ్రామ యువ నాయకులు దేవ మెడికల్ షాప్, యజమాని దువ్వ రాజు నిత్యావసర సరుకులు, మెడికల్ కిట్ అందించి, మానవత్వం చాటుకున్నారు. అలాగే మల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో దువ్వ. రాజు తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవంకు హాజరైన ఎంపీ కవిత



**గార్ల,మార్చి27(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందు నియోజకవర్గంలో గార్ల మండల గోపాలపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మరియు ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్,గార్ల మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,గార్ల పట్టణ అధ్యక్షులు గణేష్ గౌడ్,రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**మరిపెడ,మార్చి27 (ప్రజా జ్యోతి):** సంక్షేమ హస్టల్లలో చదివే విద్యార్థుల మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల. మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రములోని బీసీ ఎస్సీ సంక్షేమ హస్టల్లను పరిశీలించి,అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంలో మధు మాట్లాడుతూ..దేశంలో ,రాష్ట్రంలో అని నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్న విద్యార్థుల మెస్ ,కాస్మెటిక్ చార్జీలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు అని దుయ్యబట్టారు.మెస్ చార్జీలు పెంచకపోవెం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు అని అన్నారు.మరిపెడ మండలంలో హస్టల్ల పట్ల జిల్లా అధికారులు నిర్లక్ష్యంగావ్యవహరిస్తూ తనిఖిలునిర్వహించడం లేదు అన్నారు..చాలా మంది వార్డెన్లు సమయాపాలన పాటించడం లేదు అని అన్నారు. తక్షణమే సంక్షేమ హస్టలలో తనిఖీలు నిర్వహించి,సమయాపాలన అటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్,వినయ్,పూజ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసు టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27(ప్రజా జ్యోతి):** సర్వీసులో ఉన్న టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరప సతీష్ కుమార్,ఏళ్ళ మధు సూదన్ డిమాండ్ చేశారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు రెగ్యులర్ డైట్,బిఎడ్ అభ్యర్థులతో సమానంగా టెట్ నిర్వహించడం సమంజసం కాదని పేర్కొన్నారు.50 సంవత్సరాల వయస్సు పైబడి,2010 కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సిలబస్ లో ఉన్న అసంబద్ధ అంశాలను తొలగించి ఆయా సబ్జెక్టుల మీదనే మాత్రమే పరీక్ష నిర్వహించాలని,గతంతో పోలిస్తే ఫీజు భారం ఐదు రెట్లు పెరిగినం దున ఫీజును తగ్గించాలని,కామన్ క్వాలిఫైయింగ్ మార్కులను నిర్దేశించాలని కోరారు.

## టెట్ దరఖాస్తు ఫీజులు తగ్గించాలి

- తెలంగాణ గిరిజన సంఘం
- 33 జిల్లా కేంద్రాల్లో టెట్టు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి
- టిజియస్ జిల్లా ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్



**గార్ల,మార్చి 27 (ప్రజా జ్యోతి):** టెట్ దరఖాస్తు ఫీజు ని తగ్గించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తావని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఒక ప్రకటనలో మాళోత్ శాంతికుమార్ మాట్లాడుతూ టేట్టు దరఖాస్తు ఫీజులు పెంచడం ఈ ప్రభుత్వానికి సరైనది కాదని గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్ళీ ఈ ప్రభుత్వం చేయవద్దు అని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందని దానికి తగిన మూల్యం చెల్లించిందని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం అధికారం రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను ఆశల మత్తులో ఉంచిందని, ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిన వ్యవహరిస్తుందని ఇది సరైనది కాదు మార్చుకోవాలని హితవు పలికారు. అనేక ఆశలతో నిరుద్యోగులు యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల విషయం మర్చిపోవద్దని ఆయన అన్నారు.ముఖ్యంగా నోటిఫికేషన్ల దరఖాస్తు ధరలు తగ్గిస్తామని ప్రకటించారని ఇప్పుడు పెంచడం ఏమిటి అని ప్రశ్నించారు. గతంలో టెట్ పరీక్షకు సంబంధించి 300 రూపాయలు ఉండేదని ఇప్పుడు దాన్ని ఒక పరీక్షకు 1000 చేశారని రెండు పరీక్షలు కలిపి రూ 2000 అవుతుందని ఈ దరఖాస్తు ఫీజు కట్టడం నిరుద్యోగులకు భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తు ఫీజులు గత ప్రభుత్వం కంటే తగ్గించాలని లేనిపక్షంలో జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. తెలంగా ణలో ఉన్న నిరుద్యోగులు ఈ ప్రభుత్వా నా ఉద్యోగాలు కల్పిస్తుందని ఆశిస్తూ ఉన్నారని, నిరుద్యోగులు హాస్టల్స్ లో గ్రంథాలయాలలో, రూములు వద్దకు తీసుకొని చదువులు సాగిస్తున్నారని, ఒక పూట భోజనం చేసి రెండు పూటలు భోజనం చేయకుండా, పుస్తెలతాడు అభిమాని పిల్లలను చదివిస్తున్నారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఇట్లాంటి సందర్భంలో దరఖాస్తు ఫీజులు పెంచుకోవాలని నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురి అవకాశం ఉందని ఆయన అన్నారు. దీంతోపాటుగా పెట్టు నిర్వహణ సెంటర్లు కూడా పెంచాలని ప్రతి జిల్లాకు కనీసం ఒక సెంటర్ ఇవ్వాలని 33 జిల్లాలకు 33 సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లాలోని రెండు సెంటర్లు ఇస్తే అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులు మిగిలే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు.ఫీజు తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా టెట్ అభ్యర్థులను కలుపుకొని ఇతర వామపక్ష యువజన,విద్యార్థుల సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజా రామన్న

**19వ వర్ధంతి వేడుకలు**



**కొత్తగూడ మార్చి 27(ప్రజాజ్యోతి):** ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలం మోకాళ్ళ పల్లి గ్రామములో జరిగిన కామ్రేడ్ ఆదివాసి లిబారేషన్ టైగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ కుంజా రామన్న 19వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆయన.స్మారక స్థూపం వొద్దా నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంజ రామన్న మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని జల్ జంగిల్ జమీన్ అనే నినాదాన్ని బుజాన వేసుకొని ఇతర ప్రాంతాల వారితో సమానంగా ఆదివాసి సమాజం అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన అవసరం అని భావించి ఉద్యమాలు తప్పనిసరి అని త్రికరణ శుద్ధి తో 35 యేళ్ళ పాటు ఉద్యమ జీవితం లో ప్రజాస్వామ్య,సామాజిక మార్పు కోసం అనేక సంఘాలను బలోపేతం చేస్తూ వెనుకబడిన కులలాను చైతన్య వంతులను చేస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ అడవి తల్లి ఒడిలో కన్నుమూయడం జరిగిందని ఆదివాసి హక్కుల కోసం ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేయడం జరిగిందని ఆయన మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కూంజ రామన్న కుమారుడు సూర్య గారితో పాటు ఆదివాసి ఉద్యమ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కవులు కళాకారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ కట్టని వారి ఆస్తులు జప్తు

**మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్**



**తొర్రూరు, మార్చి 27 ( ప్రజా జ్యోతి ):** మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. బుధవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ఆస్తి పనుల వసూలు పై స్టేట్ వైడ్ గా పేరుకుపోయిన బకాయిల పైన సీరియస్ గా ఉన్నందున పన్నుల వసూలు 100% లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తోరూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూలు మొండిపద్దులు ఉన్నాయని రేపటినుండి వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని కావున బకాయి దారులు తమ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీకి సిబ్బందికి సహకరించగలరని అన్నారు 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వలన నేటి నుండి వారి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేసి మున్సిపాలిటీకి తరలించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90 శాతం మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పి



**టేకుమట్ల మార్చి 27 ప్రజాజ్యోతి న్యూస్** పార్లమెంటు ఎలక్షన్లో భాగంగా భూపాలపల్లి జిల్లా సమస్య ఆత్మకమైన ప్రాంతాలైన టేకుమట్ల మండల పోలింగ్ స్టేషన్లో డి.ఎస్.పి సంపత్ రావు,చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల లైటింగ్, బాత్రూం, ర్యాంపు వసతులను పరిశీలించారు అనంతరం అన్ని రకాల వసతులు కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు ఎలాంటి ఓటర్లకు అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది చొరవ తీసుకోవాలని అన్నారు.డిఎస్పి వెంట సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై గోగికారి ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులమ్మకు ప్రత్యేక అభిషేకాలు

**అభిషేకాలు నిర్వహించిన ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ**



**మంగపేట,మార్చి27(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా రెండోవ రోజైన బుధవారం ఉదయం శ్రీనాగులమ్మ మూల విరాట్ కు బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజలు నిర్వహించి,వివిధ దళాలతో,పుష్పాలతో,పసుపు,కుంకుమ,తేనె మరియు గోదావరి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క, పగిడిద్దరాజు, ఘడికమారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు ,వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను అలంకరించి, ధూపాన్ని వేసి,జలకం పూజారి మడకం లక్ష్మయ్య జలకం జల్లుతూ పూజలు నిర్వహించారు.అనంతరం ఏల్పుల జెండాలను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గద్దె వద్ద వడ్డెలు ,ఆర్తిబిడ్డల సారకలు(డోళ్లు) తో ఆడించారు. అంతకు ముందు రోజు రాత్రి 3 గంటల సమయం లో (తెల్లవారితే బుధవారం) మండే మెలుగు కార్యక్రమాన్ని పూజారులు వడ్డెలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ,కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**ఏసిపి అంబటి నరసయ్య**

**దేవరుప్పుల, బుధవారం 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నదని సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య బుధవారం కాలనీని సందర్శించారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



**భూపాలపల్లి బ్యూరో మార్చి 27 (ప్రజా జ్యోతి):** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపి 8, సహకార శాఖ 164, డిసిఎమ్ఎస్ 13, జిసిసి 4 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఏప్రిల్ మొదటి వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేయాలన్నారు.ఏప్రిల్ మొదటి వారం నుండి జూన్ 30వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన మౌలిక వసతులతో పాటు అన్ని కేంద్రాల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్, డిజిటల్ వేయింగ్ మిషన్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గన్ని బ్యాగులను నిలువ చేసుకోవడానికి గదులను సిద్ధం చేయాలని తెలిపారు.గన్ని బ్యాగుల కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి ధాన్యం రాకుండా పటిష్ఠ నియంత్రణ చేసేందుకు అంతర రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటుతో పాటు నిరంతరం తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రాప్ బుకింగ్ ప్రకారం కొనుగోలు ప్రక్రియ జరగాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ డి ఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం

చండూరు మార్చి 27 (ప్రజా జ్యోతి)

చండూరు మండల కేంద్రాల్లోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో మంగళవారం ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం 2024 (శాంతి కోసం నీరు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత విలువల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1992లో మొదటిసారిగా నీటి దినోత్సవం ప్రారంభించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భిన్నమైన దీంతో నిర్వహించుకోవడం మానవైతగా మారిందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ – "శాంతి కోసం నీరు"అని తెలిపారు. నీటిని ఆధా చేయడం అందరి బాధ్యత !మన జీవితంలో నిత్యం చేసే పనులు పళ్ళు తోముకోవడం, స్థానం చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి విషయాల్లో తగినంత మీరు వినియోగించుకోవాలన్నారు. నీటిని వృధా చేయకుండా కొత్తగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. వాతావరణ మార్పులు, జనాభా పెరుగుదల లాంటి కారణాల వల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. అలా నీటి సమస్య రాకుండా ఉండాలంటే మనమంతా ఐక్యం కావాలన్నారు. విద్యార్థులచే జల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చుక్క రామయ్య, మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పీలో సభ్యత్వం తీసుకోవడంతో మహనీయుల కలలు సహకారం

నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి.

డీఎస్పీ పార్టీలో సభ్యత్వం తీసుకోవడంతో మహనీయుల కలలు సహకారం అవుతయని దర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు విశారదన్ మహరాజ్ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పీడిత ప్రజల బీసి, ఎస్సి,ఎస్టి పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక పార్టీ మన ధర్మ సమాజ్ పార్టీ అని , బహుజనుల సొంత పార్టీలో సభ్యత్వం తీసుకోవడం మహనీయుల కళలను సహకారం చేసినంత గొప్పగా ఉందని అన్నారు . అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది మొదటి గా సభ్యత్వాన్ని



నాగారం మండల కేంద్రానికి చెందిన డిఎస్పి జిల్లా నాయకులు డి విజయరామరాజు మహారాజ్ నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ గ్రైగుల్ల నిరంజన్ మహారాజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజు ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజినల్ ఇంచార్జ్ రాంబాబు మహారాజ్ కార్యదర్శి రాసాల వినోద్ కుమార్ యాదవ్ సూర్యాపేట జిల్లా ముఖ్య నాయకులు కిరణ్, శ్రీనివాస్, బాలు, నరేష్, బెల్లీ వీరయ్య యాదవ్ నాగారం మండల నాయకులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ వీరేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇద్దరు ఎంపీటీసీలు**

కోదాడ టౌన్ మార్చి 27 ( ప్రజా జ్యోతి)

కోదాడ మండలంలోని చిమిర్యాల ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ నల్లబండ గూడెం ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



సారథ్యంలో రాబోవు ఎంపీ ఎన్నికలలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకట చారి, మాజీ టీపీసీసీ మెంబర్ కొత్త గురవయ్య, అమర్నాయిని వెంకటేశ్వరరావు, దామరచర్ల వీర ప్రసాద్, నేల్లూరి అప్పారావు, గయం పట్టాభి రెడ్డి, కొల్లు సత్రయ్య, ఇర్ల సీతారామరెడ్డి,వంకాయలపాటి రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోగార్రాయి కి వరించిన వైస్ ఎంపీపీ పదవి

కోదాడ టౌన్ మార్చి 27 (ప్రజా జ్యోతి)

కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైస్ ఎంపీపీ ఎన్నిక సమావేశం ఎన్నికల అధికారి కోదాడ ఆర్డిఓ ఆర్ సూర్యనారాయణ నిర్వహించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో ఇద్దరు చనిపోగా ముగ్గురు ఎంపిటిసిలు గా ఉన్న కాపుగల్లు1, కూచిపూడి, గుడిబండ ఎంపీటీసీలు హాజరు కాలేదు. మిగతా 6గురు సభ్యులు కాపుగల్లు 2, చిమిర్యాల , నల్లబండ గూడెం, రెడ్ల కుంట, తొగర్రాయి, గణపవరం సభ్యులు హాజరయ్యారు. వైస్.ఎంపీపీ ఎన్నికకు కోరం ఉండడంతో ఎన్నికల నిర్వహించారు కాగా ఆరుగురిలో వైస్ ఎంపీపీగా తొగర్రాయి ఎంపీటీసీ లిక్కి గురవమ్మ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కోదాడ ఆర్డిఓ ప్రకటించారు. అనంతరం నూతన వైస్ ఎంపీపీ తో ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన వైస్ ఎంపీపీ ని కూడా కాంగెస్ పార్టీ అధ్యక్షుడు వర ప్రసాద్ రెడ్డి,తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కోదాడ ఎంపీడీవో రామచంద్రరావు, జడ్పిటిసి మండలపు కృష్ణకుమారి శేషు, తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమర్నాయిని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఈర్ల సీతారాంరెడ్డి ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ టౌన్ మార్చ్ 27 ( ప్రజా జ్యోతి)

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ పట్టణ ఏఎస్ఐ కేపిచారి అన్నారు. బుధవారం కోదాడలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అపరిచితమైన వ్యక్తుల తో ఆర్థిక లావాదేవీలు నిర్వహించవద్దన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని మనీ ట్రాన్స్ఫర్ చేయాలని గుర్తింపు లేని వ్యక్తులు సంస్థలు పెట్టే మెసేజ్లకు స్పందించవద్దన్నారు. అవసరం కానీ లింకులను ఓపెన్ చేసి మోసాలకు గురికా వద్దన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలకు ఎదగాలన్నారు సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే పోలీసులకు



సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్ ఉన్నారు

# నీటిని సంరక్షిద్దాం - భూమిని కాపాడుదాం

**-గాంధీజీ లో ప్రపంచ నీటి దినోత్సవం-2024**

**-విద్యార్థులచే జల ప్రతిజ్ఞ**

**-నీటి ప్రాముఖ్యత విలువలపై అవగాహన**

**-ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

నాంపల్లి,మార్చి,27(ప్రజా జ్యోతి):

ప్రపంచంలో అతి ముఖ్యమైన వనరులలో నీటి వనరు ఒకటి. నీటిని సంరక్షిద్దాం - భూమిని కాపాడుదాం ,నీరు మానవ అభివృద్ధికి అవసరమని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నాంపల్లి మండల పరిధిలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు నీటి పారుదల మండలి, తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రపంచ నీటి దినోత్సవం -2024 (శాంతి కోసం నీరు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత విలువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి 1992లో లో మొదటిసారిగా నీటి దినోత్సవం ప్రారంభించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భిన్నమైన థీమ్ తో నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ – "శాంతి కోసం నీరు"అని తెలిపారు. నీటిని ఆధా చేయడం అందరి బాధ్యత !మన దైనందిన జీవితంలో చేసే పనులు పళ్ళు తోముకోవడం, స్థానం చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి విషయాల్లో తగినంత మీరు వినియోగించుకోవాలన్నారు. అవసరం లేని సమయంలో నల్ల ఆఫ్ చేయాలి. నల్ల నుంచి చుక్కలు చుక్కలుగా లీకైనా... అలాంటి వాటిని అరికట్టాలి. వాహనాల్ని కడిగేటప్పుడు, తోటల్లో లేదా ఇంట్లో మొక్కలకు నీళ్ళు పోసేటప్పుడు పైపుల ద్వారా కాకుండా ...బకెట్లు, ముగ్గులను ఉపయోగించాలన్నారు. నీటిని వృధా చేయకుండా కొత్తగా ఇంకుడు



గుంతలు నిర్మించుకోవాలి. వాతావరణ మార్పులు, జనాభా పెరుగుదల లాంటి కారణాల వల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. అలా నీటి సమస్య రాకుండా ఉండాలంటే మనమంతా ఐక్యం కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే జల ప్రతిజ్ఞ నిర్వహించారు. నేను నీటి వృధాని అరికట్టడంలో కర్తవ్యాన్ని తప్పక నిర్వహిస్తానని, నీటి పొదుపులో నేను భాగస్వామిని అవుతానని భావితరాల కోసం ,నీటి సంరక్షణ చర్యల కోసం నా వంతు కృషి చేస్తానని, నేనే కాకుండా ఇతరులను కూడా నేటి వృధా అరికట్టడంలో భాగస్వామిని చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ,ప్రిన్సిపల్ బందనాథం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు

నాంపల్లి,మార్చి,27(ప్రజా జ్యోతి):

పోషణ పక్షంలో భాగంగా పస్నూర్ సెక్టార్ సుంకిశాల గ్రామం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతపల్లి ప్రాజెక్టు అధికారిణి లావణ్యకుమారి హాజరైనారు. తల్లులకు పోషకాహారం ఐవైసిఎఫ్ పద్ధతులు చిరుధాన్యాల ప్రాముఖ్యత, ప్లాస్టిక్ నిషేధం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ వంటలు వివరించారు. బయటి ఆటలు, లోపలి ఆటల వలన సూక్ష్మ కండరాల, స్థూల కండరాల అభివృద్ధి చెందడం మరియు మేధోశక్తి పెరగడం వంటివి అంగన్వాడి స్కూల్ లోనే సాధ్యమవుతాయని వివరించారు. ప్రైవేటు స్కూలుకు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను బోధించడం మరియు పౌష్టికహారం అందించడం తల్లులకు అవసరమైన సలహాలు సూచనలు సూచించారు .బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేయడం లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు సరియైన పోషణ పద్ధతులు వివరించడం ఆరోగ్య




సలహాలు సూచనలు ఇవన్నీ కేవలం అంగన్వాడీలోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, పస్నూర్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# అస్క ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్,టీఎస్ ఆర్ జేసి ఉచిత శిక్షణ

**విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినంద నీయం.. ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్**



కోదాడ టౌన్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి)

అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచితంగా ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడలో ఆస్క కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్,టీఎస్ ఆర్ జె సి ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి దాస్, ఏఎస్ఐ కొంగ ర వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటేశ్వర్లు, గంధం బుచ్చారావు, శౌరి వెంకటరత్నం, శ్రీనివాస్, మీసాల వెంకటరమణ, చెకూరు రమేష్ ,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం

**మూడావత్ మంగ్య నాయక్**

**యువజన కాంగ్రెస్ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు**

కొండమల్లేపల్లి మార్చి 27 ప్రజాజ్యోతి:

బిజెపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని కొండమల్లేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి చేయలేదని, పేద ప్రజలపై ,రైతులపై, మహిళలపై నిరంతరంగా దేశంలో దాడులు జరుగుతున్న బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిజెపి పాలనలో మతపరమైన దాడులు జరుగుతున్న స్పందించకపోవడం లేదని, ఎలక్ట్రోల బాండ్ల ద్వారా అవినీతికి పాల్పడిన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలందరూ గద్దెదించాలని వారు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుపేద సామాన్య ప్రజలకు ఉచిత విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ అందిస్తున్నామని మహిళలకు నిరంతరంగా ఉచిత బస్ టికెట్ సౌకర్యాలు కల్పిస్తున్నామని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వం కోసం నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి మార్చి 27 ప్రజాజ్యోతి:




కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఉదయం 11 గంటలకు ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, పత్రికా విలేకరులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

# పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశన్ని విజయవంతం చేయాలి

**యం.ఏ సిరాజ్ ఖాన్ టిపిసిసి కోఆర్డినేటర్ నల్గొండ పార్లమెంట్**

కొండమల్లేపల్లి మార్చి 27 ప్రజా జ్యోతి:



నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటలకు హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని నల్లగొండ పార్లమెంట్ టీపీసీసీ కోఆర్డినేటర్ యం.ఏ సిరాజ్ ఖాన్ తెలిపారు. 30న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ,నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి శ్రీమతి దీపా దాస్ మున్సి మరియు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జీలు పాల్గొంటారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలి

నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని డీకొత్తపల్లి స్టేజి సమీపంలో ఉన్న



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని బుధవారం లబ్దిదారులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు మంజూరై చాలా రోజులు అయినప్పటికీ ఇండ్ల పట్టాలు అందజేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. త్వరగా ఇళ్ల పట్టాలు అందజేయకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వెంకన్న దోమల పెల్లి గోవర్ధన్ పడిశాల వెంకటేష్ దందోలు మహేష్ దేవరకొండ ఎల్లయ్య నరసయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు మన హక్కు ఓటు వెయ్యడం మరవద్దు

– ఎల్లారెడ్డిలో ఐఓట్‌ఫర్ ష్యూర్ 5కె రన్ ప్రారంభించిన ఆర్డీఓ




ఎల్లారెడ్డి మార్చి- 27( ప్రజా జ్యోతి) ఎన్నికల్లో ఓటు వేయటం, ఎన్నికల్లో పాల్గొనే అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5 కె రన్ నిర్వహించినట్లు ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండల కేంద్రాలలో అంబెడ్కర్ చౌరస్తా నుంచి ఐ ఓట్ ఫర్ షూర్ అన్న అంశం పై ఏర్పాటు చేసిన 5 కె రన్‌ను ఆర్డీవో ప్రభాకర్ ప్రారంభించారు. అంబెడ్కర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ మీదుగా రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటు మన హక్కు ఓటు వెయ్యడం మరవద్దు అన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఓటు ఎలా వినియోగించుకోవాలో తెలియజేసేందుకే ఈ రన్ నిర్వహించామని తెలిపారు. భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని దాని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, తహశీల్దార్ అల్లం మహేందర్ కుమార్, ఎస్సై బొజ్జ మహేష్, మున్సిపల్ మేనేజర్ స్రవంతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అర్హత గల ప్రతి ఒక్కరు
## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 5కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశంతో మున్సిపల్ కార్యాలయం నుంచి5 కే రన్ ఇంద్ర గాంధీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని చాటాలన్నారు. ఓటు వజ్రాయుధం వంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకొని అవకాశం కల్పించిందని సూచించారు. ఏప్రిల్ 1,2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని, పోలింగ్ శాతాన్ని పెంచడానికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కుల, మతాలు , జాతి భేదం లేకుండా రాజ్యాంగం తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి ఆర్డీఓ రఘునాథ్ రావు, సిపిఓ రాజారాం, ఎన్నికల నోడల్ అధికారి వెంకటేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, ప్రతినిధులు, యువకులు, ఉద్యోగులు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పుట్టు పంచలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 27 రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కందూరి నరేష్ కుమారునికి పుట్టు పంచలు కార్యక్రమానికి ఎల్లారెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే సురేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ గౌడ్, గురజాల నారాయణరెడ్డి, ఉప్పల్వాయి మాజీ సర్పంచ్ గంగారం, పడిగెల శీను, లింబద్రి, కిరణ్ ,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ సీనియర్ నాయకులు పాల మల్లేష్, జే సుమన్, కే సుమన్, కే రాజయ్య, మధు, కే మధు, రాజయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులుగా బక్క వసంత

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ ఎన్నికలను బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా బక్క వసంతను, జిల్లా ఉపాధ్యక్షులుగా మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు.



## నేడే రక్తదాన శిబిరం

– రక్తదానానికి ముందుకు రండి..



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేని కారణంగా రక్తహీనతతో వైద్యశాలకు వచ్చే గర్భిణీ స్త్రీలు,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై వచ్చే వారికి తీవ్రమైన ఇబ్బందులు అవుతున్నాయని వారి ఇబ్బందులను తొలగించడం కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఐవిఎఫ్ ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల సరంపల్లి నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామలక్ష్మి,ప్రిన్సిపాల్ అన్నపూర్ణ లు తెలియజేయడం జరిగింది. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 కి సంప్రదించాలన్నారు.

## వాహనాల తనిఖీలు



రుద్రూర్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రుద్రూర్ – వర్ని రహదారి పై అక్బర్ నగర్ గ్రామ శివారులో గల అక్బర్ నగర్ వెంకటేశ్వర స్వామి మందిరం వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించింది. ఫ్లయింగ్ స్కాడ్ అధికారి రుద్రూర్ ఎంపీడీవో సురేష్ బాబు పలు వాహనాలను తనిఖీ చేశారు.

## అగ్నిప్రమాదంలో రేకుల ఇల్లు దగ్ధం



రుద్రూర్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి రేకుల ఇళ్ళు కాలిపోయింది. అకస్మాత్తుగా చెలరేగిన మంటలకు రేకుల షెడ్డులో నిద్రిస్తున్న జైనాభి అనే వృద్ధురాలు బయటకు వచ్చి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే అందులో ఉన్న ద్విచక్ర వాహనం, సైకిల్, వంట సామాగ్రి ఫర్నిచర్ బుడిదయ్యాయి. విషయం తెలుసుకున్న ఆర్ ఐ నజీర్ ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా చేశారు. బాధిత కుటుంబానికి జెడ్పిటిసి నారోజి గంగారం రూ. 5000 నగదు, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

## బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభం




రుద్రూర్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిధి గా రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాన్సువాడ నియోజకవర్గం నాయకులు ఎండల లక్ష్మీనారాయణ, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తార, జాహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ తమ్ముడు ఎంబి పాటిల్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యేండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలు అవినీతికి పాల్పడుతున్నాయని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ పార్టీలు ప్రజలను మోసం చేసే పార్టీలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కన్వీనర్ జి.శ్రీనివాస్, కో కన్వీనర్ కే. శ్రీనివాస్, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, మక్కన్న బి. సుధాకర్ గౌడ్, తోట శంకర్, పార్వతి మురళి, ఏముల గజేందర్, గణేష్, ప్రశాంత్ గౌడ్, మక్కన, కృష్ణం రాజు, శంకర్ పటేల్,విజయ్ పటేల్, ప్రసాద్ పటేల్, వినోద్ కుమార్, మురళి, నాగరాజకుమారి రుద్రూర్ మండలంలోని అన్ని గ్రామాల బీజేపీ కార్యకర్తలు, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ ఆలయ హుండీ లెక్కింపు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 27 రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపును బుధవారం దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ ఆధ్వర్యంలో 90 రోజులకు గాను హుండీ ఆదాయం 529181/- లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బూర్ల ప్రభుగుప్త, ఆలయ అసిస్టెంట్ సురేందర్, సహాయకులు నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మార్చ్ 27 ప్రజా జ్యోతి రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ తండాలో పెళ్లి వేడుకల్లో పాల్గొన్న జెడ్పిటిసి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ అంబాయి ప్రసాద్, రామారెడ్డి గ్రామ అధ్యక్షులు వడ్ల లక్ష్మి రాజం, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, రామారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నామల రవి,కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు బిపేట నరసింహులు, మండల యూత్ సీనియర్ నాయకుడు పిప్పరి గణేష్ , కన్నాపూర్ తాండ పరుశు రాం, కన్నాపూర్ అధ్యక్షుడు బిక్షపతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు వెంకటేష్, అంజిల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బొట్టు శీను



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. కామారెడ్డి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అయినటువంటి బొట్టు శీను అలియాస్ దాసోజి శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. గతంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్న ప్రచార కార్యక్రమాలను కామారెడ్డి యొక్క కార్యకర్తల అభిప్రాయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బొట్టు శీను వివరించారు. కాంగ్రెస్ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని కామారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొట్టు శ్రీనివాసాచారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నాగిరెడ్డిపేట మార్చి 25(ప్రజా జ్యోతి) ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాను సారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చినూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు చినూర్ గ్రామ అధ్యక్షునిగా మ్యాకల కిష్టయ్య ,ఉపాధ్యక్షునిగా బోయిని సాయిబాబు ,సెక్రటరీగా మామిళ్ల ప్రశాంత్ రెడ్డి ,జాయింట్ సెక్రటరీ గా మామిళ్ల టీంకు కోశాధికారిగా మహేష్ రెడ్డి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా బోయిని సాయిబాబు, గ్రామ బీసీ సెల్ అధ్యక్షునిగా రాములు, మైనారిటీ సెల్ అధ్యక్షునిగా ఎండీ ఉస్మాన్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా జయరాములు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామా అధ్యక్షుడు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు చినూర్ గ్రామా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి గౌడ్, ప్రశాంత, ఏనుగండ్ల కిషన్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


### ఉపాధిహామీ పని చేసే
## వారు మార్చి నెలలో పేరు రాయించుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) మార్చి 27. ఉపాధిహామీ పని చేయదలచిన వారు గ్రామంలో ఉపాధి హామీ పనులు మార్చి 31 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. పేర్లు నమోదు చేసుకొని వారి పేర్లు ఆన్లైన్ లో నుండి తొలగించబడతాయని అధికారులు తెలిపారు. ఇంకా ఎవరైనా పని కావాలని అనుకునేవాళ్ళు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఏప్రిల్ ఒకటి నుండి పనులు జరుగుతాయి అని ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ తెలిపారు. కావున అందరూ ఉపాదిహమి పనికి వెళ్లేవారు ప్రతి ఒక్కరు ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర పేర్లు నమోదు చేసుకోగలరు. ఉపాధిహామీ పనులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఫీల్డ్ అధికారి ప్రశాంత్ తెలిపారు.

## బిచ్కుందలో బెట్టింగ్ జోరు

– గ్రామీణ పట్టణ యువకుల ఆన్లైన్ జూదం
– యూపీఐ ద్వారా సులభంగా మనీ ట్రాన్స్ఫర్
– డబ్బులు పోగొట్టుకొని తిప్పలు పడుతున్న వైనం
– ప్రాణాల మీదకు తెచ్చుకునే అవకాశం



బిచ్కుంద మార్చ్ 27 (ప్రజా జ్యోతి) నిమిషాల్లో లక్షలు చేతులు మారుతున్నాయి గంటల్లో జీవితాలు తలకిందు లవుతున్నాయి దశాబ్దా కాలంగా ఓ కొత్త వ్యసనం కుర్రకారును పట్టిపీడిస్తోంది. పల్లే, పట్టణం అన్న తేడా లేదు. యువకులను ఆకర్షిస్తూ, ఆశ పెట్టిస్తూ చివరకు నట్టేట ముంచేస్తోంది. దాని పేరే క్రికెట్ బెట్టింగ్. అది వన్డే అయినా, టెస్ట్ అయిన టి20 అయినా లక్షల కుమ్మరిస్తున్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ అయిపోయేసరికి అప్పుల పాలయ్యేందుకు రెడీ అవుతున్నారు. కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న సందర్భాలు గతంలో ఉన్నాయి. మరి కొంతమంది ఆస్తులు అమ్ముకుంటున్నారు. అలాంటి వారిని తల్లిదండ్రులు గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉన్నది. పోలీసుల గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని యువకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్రీడా రంగంలో ప్రస్తుతం యువత ఎక్కువగా క్రికెట్ పై మక్కువ చూపుతోంది. ఆటలంటే అందరికీ అభిమానమే అయినా క్రికెట్ అంటే చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఆసక్తి చూపుతుంటారు. ఈ ఏడాది మార్చి 22న ప్రారంభమైన ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ మ్యాచ్ లపై బిచ్కుంద మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని యువకులు ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు సమాచారం. మరికొందరు ఇంట్లోనే టీవీల ముందు కూర్చుని ఈ జూధానికి అలవాటు పడ్డారు. రోజులో ఒక్కో మ్యాచ్ పై అప్పులు చేసి రూపాయలు వేలల్లో బెట్టింగ్ ల పాల్పడుతున్నారు అని తెలుస్తుంది. యువతను ఆసరాగా చేసుకుని కొంతమంది బుకీలు మోసాలకు పాల్పడుతున్నారు. రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేసి అందిన కాడికి దండుకుంటున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలని అత్యాశతో కొంతమంది తో కలిసి బృందాలుగా ఏర్పడి, అపరిచితులతో చేతులు కలుపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే ఈ క్రికెట్ టోర్నమెంట్ అయిపోయేసరికి అధికంగా అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు, పొలాలు అమ్మిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారంపై పోలీసులు దృష్టి సరించాలని ప్రజలు కోరుతున్నారు. కాగా క్రికెట్ బెట్టింగులు పెట్టి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని యువతకు అవగాహన కల్పిస్తామని బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలియజేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల సమాచారం అందించి నట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మన్నారు. బెట్టింగ్ నిర్వాహకుల సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## అక్రమ బ్లాస్టింగ్లు ప్రభుత్వం పట్టించుకోదా...

* కొందరి నాయకుల అండదండలతోనే మైనింగ్ దందాలు
* బ్లాస్టింగ్ల వైపు చూడని ఎక్స్ప్లోజివ్ అధికారులు
* అధికారులకు మామూలు అందడంతోనే పట్టించుకోవడం లేదంటున్న ప్రజలు



**మనోహరాబాద్, మార్చ్ 27 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో విచ్చలవిడిగా అక్రమంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే సంబంధిత అధికారుల జాడే కరువైంది. ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా మైనింగ్ పనులు నిర్వహించొద్దని కట్టడి చేస్తుంటే యదేచ్ఛగా కొందరు నాయకుల ను అడ్డం పెట్టుకొని. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, పారిశ్రామిక వాడలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. కళ్ళకల్, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి వెళ్ళు దారిలో ఓ ప్రైవేటు పరిశ్రమకు సంబంధించి నెల రోజుల నుండి బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం చెబుతూనే మైనింగ్ చేయొద్దంటుంటే మరోపక్క నాయకుల అండదండలతోనే పనులు చేపడుతున్నామని భూములు కొనుగోలు చేసిన వారు తెలుపుతున్నారు.విచ్చలవిడిగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే వీటి వెనక అధికారుల మౌనం ఏంటని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు భారీ ఎత్తున నాయకులతో కుమ్మకై ముడుపులు తీసుకోవడమే అధికారుల మౌనం అంటున్నారు ప్రజలు. సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టి సాధించక పోవడం గమనాభమని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అక్రమ మైనింగ్ పై చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న రాజిరెడ్డి

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు**



**కొల్చారం ప్రజాజ్యోతి :** ఏడుపాయల వనదుర్గా మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు కలిగి ఉండాలని రాజకీయ జీవితంలో మరింత ఎత్తుకు ఎదగాలని. జీవితాంతం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుతూ ఆ భగవంతుడు ప్రజలకు సేవ చేయుటకు మరింత ధైర్యాన్ని ప్రోత్సాహాన్ని ఇచ్చి ముందుకు నడపాలని ఆ భగవంతుడు ని కోరుకున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులందరి మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ముందుగా ఉదయం ఏడుపాయల వనదుర్గ మాతను రాజిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్. మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అర్చనపల్లి శ్రీరాములు. మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం. అంసాని పల్లి, రాంపూర్ మాజీ సర్పంచ్ లు మన్నె శ్రీనివాస్.రాంరెడ్డి,చిన్న గణపురం పిఏసిఎస్ చైర్మన్ మంద నాగయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవదాస్, ఆశన్న గారి శ్రీశైలం, సత్యనారాయణ, అంజా గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు సమీర్,కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలి

**- టెట్,డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు.**

**రాయపోల్ మార్చి 26 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టీచర్ ఎల్జిబులిటి టెస్ట్(టెట్) పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని టెట్,డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో టెట్ ఫీజు రద్దు చేస్తామని వాగ్ధానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి దానికి విరుద్ధంగా టెట్ ఫీజులు పెంచి నిరుద్యోగులను మోసం చేసేలా వ్యవహరించడం సిగ్గు చేటని మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారన్నారు.గతంలో టెట్,డీఎస్సీ కోసం ఎదురు చూసిన నిరుద్యోగులకి నిరాశ మిగిలిందని,గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి రూ. 200 , పేపర్-2 కి రూ. 200 మొత్తం కలిపి రూ.400 మాత్రమే ఫీజులు ఉండేవి అన్నారు.కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్ లకి కలిపి 1600 రూపాయలకు పెంచారనీ తెలిపారు. ఇది టెట్ అభ్యర్థులకు, నిరుద్యోగులకు ఆర్థికంగా భారం అవుతుందని ఆరోపించారు.గత ప్రభుత్వంలో నిరుద్యోగులు అనేక రకాలుగా బాధపడి ఉన్నారని గుర్తు చేశారు.అలాగే టెట్ పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కాకుండా అభ్య ర్థులకు వ్యయాభారం, సమయభారం కాకుండా కొత్త జిల్లా కేంద్రాల లో ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.



# కరువును రాజకీయం చేయొద్దు

* ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాము
* పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
* మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట మర్చి27, (ప్రజాజ్యోతి):** కరువుకి కాంగ్రెస్, బీఆర్ఎస్ కారణం కాదని, అది ప్రకృతి ప్రభావం అని పేర్కొన్నారు. ప్రకృతిలో ఏర్పడ్డ ఇబ్బందులకు ఎవరూ బాధ్యులు కారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేసవిలో తాగునీరు, సాగునీరు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్షపాతాన్ని, కరువు కు సంబంధించిన అంశాన్ని రాజకీయం చేస్తుందన్నారు. వర్షాలకు ప్రకృతి కారణం అని కాంగ్రెస్ వచ్చిన తరువాత కరువు రాలేదు.అన్నారు. అరేబియా లో ఏర్పడిన ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గింది. అన్నారు గతంలో 1091.8 Mm లొ వర్షపాతం నమోదైంది.. ఈసారి చాలా తక్కువ వర్షపాతం నమోదైంది.అన్నారు.డబుల్ బెడ్రూం లు కట్టిన వారినీ మీరు ఓట్లు అడగండి.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊర్లలో మేము ఓట్లు అడుగుతాం. అన్నారు 5 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు పడింది..మిగిలిన వారికి కూడా వేస్తామన్నారు.బీఆర్ఎస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అప్పుల పాలైంది.అన్నారు చిన్న చిన్న పనులు చేసిన పెండింగ్ లో బకాయిలు ఉన్నాయి.గత ప్రభుత్వం 40 వేల కోట్ల పనులు బకాయిలను కాంగ్రెస్ పార్టీ పైన పెట్టింది.అన్నారు అధికారం నుండి వెళ్ళేటప్పటికి 7 లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు 40 వేల కోట్ల బకాయిలు పడింది. అన్నారు పంట భీమా పథకం పెట్టకపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుంది.అన్నారు కోర్టు తీర్పు ఇస్తే కూడా మీరు రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదు.అన్నారు కేంద్రంతో సత్సంబంధాలు ఉండి కేంద్రం నుండి రావాల్సిన వాటాను తప్పకుండా తీసుకుంటామన్నారు.రైతులకు నష్ట పరిహారం కి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుంది..కాళేశ్వరం కృంగిపోయింది. మీ హయాంలో జరిగిన ప్రాజెక్ట్ ఎం జరిగిందో కూడా చెప్పలేదు అన్నారు గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు ఆర్టీసీ లో 35 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్ అందిస్తున్నమన్నారు..10 సంవత్సరాల్లో రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేము రేషన్ కార్డులు ఇస్తామన్నారు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాము.అన్నారు నియంతృత్వంగా పాలించిన మీరు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కూడా కాకముందే కూలిపోతుందని అపశకునాలు పెడుతున్నారు.అని ఆర్టీసీ ని నాశనం చేసింది మీరు.. మేము ఆర్టీసి నీ లాభాల్లోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, నియోజవర్గ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# రైతుల శ్రేయస్సే మా లక్ష్యం



* జాన్ డియార్ ట్రాక్టర్స్ ఇండియా హెడ్ శైలేందర్ జక్తాప్
* ఇండియాలోనే నెంబర్ వన్ ట్రాక్టర్ సేల్స్ జాన్ డియర్

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** ట్రాక్టర్ సేల్స్ లో జాన్ డియర్ కంపెనీ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని జాన్ డియార్ ఇండియా హెడ్ శైలేందర్ జక్తాప్ తెలిపారు. అత్యాధునిక హంగులతో మెదక్ -చేగుంట ప్రధాన రహదారి పక్కన ఏంసిహెచ్ సమీపంలో నిర్మించిన జాన్ డియర్ షోరూమ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు మాకు దేవుళ్ళ లాంటి వారని ,వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. 24 ఏండ్ల లోనే ట్రాక్టర్ల అమ్మకాల్లో ఇతర కంపెనీలకు పోటీపడి దేశంలోనే 47 శాతం తో నెంబర్ వన్ గా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.మెదక్ లో ఏర్పాటు చేసిన షోరూమ్ ఆసియా ఖండంలోనే అతి పెద్దదని,సేల్స్ లోనూ ముందువరుసలో ఉందన్నారు.ఇప్పటికి 13 వేల ట్రాక్టర్లు విక్రయించినట్లు ఆయన తెలిపారు.అన్నదాతలకు గుడ్ సర్వీస్ ఇవ్వడంతోనే తమ కంపెనీ వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన తెలిపారు.రైతుల సౌకర్యార్థం మరిన్నీ బ్యాంచీలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.మా ప్రథమ ప్రాధాన్యం రైతుల శ్రేయస్సేనన్నారు.ప్రతియేటా ఇతర ట్రాక్టర్ల కంపెనీలకంటే ఎక్కువ ట్రాక్టర్లు విక్రయించడం జరిగిందన్నారు.మెదక్ షోరూమ్ లోనే సుమారు 300 మంది ఉపాధి పొందుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బ్యాండ్ మేళాల మధ్య ఉద్యోగులు,సిబ్బంది నృత్యాలు చేస్తూ సందడి చేశారు.టపాసుల మోతతో షోరూమ్ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఇండియా మార్కెటింగ్ మేనేజర్ ప్రభాస్ సెక్సేనా సౌత్ జోన్ మేనేజర్ నవీన్ సెంగర్, డీలర్ డెవలప్మెంట్ మేనేజర్ పవన్ డీప్ సింగ్ ,ఏరియా మేనేజర్ కైలాష్ హనుమాన్ రాజ్ ,డీలర్ రాజేష్ యాదవ్,మెదక్ జనరల్ మేనేజర్ వెంకట్ రెడ్డి లతో పాటు ప్రజా ప్రతినిధులు,రైతు నాయకులు,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిని విడుదల చేయకుంటే వెయ్యి మందితో ధర్నా

* ఎండుతున్న వరి పైరు
* ఆందోళన చెందుతున్న రైతులు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** తపస్ పల్లి ప్రాజెక్టు నుంచి రెండు రోజులలో డి ఫోర్ కెనాల్ ద్వార కొండపాక మండలానికి సాగునీరు విడుదల చేయాలని, లేకుంటే మండలానికి చెందిన 1000 మంది రైతులతో ధర్నా చేస్తామని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండపాక మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తిమ్మారెడ్డిపల్లి లో నిర్మించాల్సిన ప్రాజెక్టును కుట్రతో తపస్పల్లికి తరలించారని, దీనివల్ల కొండపాక మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కొండపాక మండలంలోని 11 గ్రామాల రైతులు తపస్ పల్లి ప్రాజెక్ట్ పై ఆధారపడి వరి పంట సాగు చేస్తున్నారని, ఈ మండలానికి రావాల్సిన డి 4 నీళ్ల కెనాల్ లో మట్టిని పోసి సాగు నీరు రాకుండా కొంత మంది రైతులు, నాయకులు అడ్డుకుంటున్నారని దీంతో మండలంలో పంట పొట్టకొచ్చి కోతకు వచ్చే సమయానికి ఎండిపోతోందన్నారు. చేతికి అందివచ్చిన పంట ఎండిపోతుండటం తో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తపస్ పల్లి ప్రాజెక్టు రిపోర్టులోనే కొండపాక మండలానికి సాగునీరు అందించాలన్న విషయం స్పష్టంగా ఉందని కానీ కొంతమంది ఆ ప్రాంత రైతులు నాయకులు కుట్రతో ఈ మండలానికి అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడగా డి ఈ ఆంజనేయులు రెండు రోజుల్లో నీళ్లను విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు చైర్మన్ తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు నీటి విడుదల జరగకపోతే నీళ్ళు ఇచ్చే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, బూర్గుల సురేందర్రావు, మిద్దె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానకు సావిత్రి బాయి పూలే ఉత్తమ మహిళ పురస్కారం



**దౌల్తాబాద్/ రాయపోల్ మార్చి 27( ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు, సంక్షేమ పథకాలు, నాయకత్వ లక్షణాల పై దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తలకు, సమాజంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సమాజ సేవకులకు ఉత్తమ సేవలందిస్తున్న వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉత్తమ మహిళలకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే పురస్కారాలు అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.సుధారాణి,హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్, ఎంవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ డి.రజిత, జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్యవేదిక మీరా సంఘమిత్ర,పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, బహుజన సాహితీవేత్త జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ లు హాజరయ్యారు.వారి చేతుల మీదుగా సన్మానాలు చేసి పురస్కారం అందజేశారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథ పిల్లలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ గారికి సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళ పురస్కారం అందజేసి, ఘన సన్మానం చేశారు.

ఈ సందర్భంగా సుల్తాన ఉమర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మేము చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ సత్కారం, పురస్కారం అంద జేసిన డిబిఎఫ్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సత్కాZరం మరింత బాధ్యత పెంపొందించిందని ఇదే ప్రో త్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శి ఏగొండ స్వామి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి ముహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# నాంచార పల్లి పాఠశాలలో ఫేర్వెల్ డే

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** నాంచార్ పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఫేర్వెల్ డే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏడో తరగతి విద్యార్థులకు ఆరో తరగతి విద్యార్థులు వీడుకోలు పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సం దర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు రవి, మల్లికార్జున రెడ్డి, దేవరాజు, స్రవంతి, సుజాత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 27.** మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో బుధవారం గాలికుంట వ్యాధి నివారణ టీకాలు ముందు జాగ్రత్తగా ఇవ్వడం జరిగిందని పశువైద్యాధికారి రాజు తెలిపారు సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని రైతులు పశువైద్య సిబ్బందికి సహకరించాలని గ్రామంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జెవివో కృష్ణ కుమార్ ఎల్ ఎస్ ఏ వీరారెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ చిన్నయ్య సిబ్బంది సుజాత యాదయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణం లో బుధవారం పలు వివాహాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించారు. పట్టణం లో బైరి అంజయ్య గార్డెన్ లో జరిగిన నంగునూర్ మండల పి ఎ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ కూతురి వివాహనికి, పోలీస్ కన్వెన్షన్ హల్ లో జరిగిన ఎంపీడీఓ సమ్మి రెడ్డి కూతురి వివాహానికి, కొండ మల్లయ్య గార్డెన్ లో జరిగిన వివాహానికి, రెడ్డి ఫంక్షన్ హల్ లో జరిగిన కౌన్సిలర్ బింగి రాజేశం కుమారుని నిశ్చతార్థంకు, వడ్డే పల్లి దయానంద్ గార్డెన్ లో, వైశ్య కన్వేన్షన్ హల్ లో, నిమ్రా గార్డెన్, పద్మ నాయక ఫంక్షన్ హల్ లో జరిగిన వివాహలకు హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించారు.

## నిరుపయోగంగా ఉన్న తెలంగాణ క్రీడ ప్రాంగణలు



**చిన్నకోడూర్,మార్చి27(ప్రజా జ్యోతి):** మండల పరిధి లోని ఇబ్రహీంనగర్,మల్లారం,రామునిపనిట్ల,చిన్నకోడూర్ గ్రామపంచాయతీ లకు చెందిన తెలంగాణ క్రీడ గ్రామీణ ప్రాంగణం నిరుపయోగంగామారడం జరుగుతుందన్నారు.గ్రామానికి సుమారుఆఫ్ కిలోమీటర్. దూరంలో ఉన్నందున యువత అక్కడికి వెళ్ళడానికి.ఇష్టపడడం.లేదంటున్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో ఉన్నా లేకున్నా గ్రామానికి సమీపంలో ఉండాలని తెలిపారు. ఈ క్రీడ ప్రాంగణానికివెళ్లినచేదుతీర్చుకోవడానికి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.క్రీడా ప్రాంగణంలో అన్ని ఆట వస్తువులు యువత అట్టివైపు వెళ్లడానికి ఇష్టపడే విధంగా వారినిఅవేర్నెస్ ,తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రజా సేవకులకు సావిత్రిబాయి పూలే పురస్కారాలు



**రాయపోల్ మార్చి 27 (ప్రజా జ్యోతి);** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు, సంక్షేమ పథకాలు, నాయకత్వ లక్షణాల పై దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తలకు, సమాజంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సమాజ సేవకులకు ఉత్తమ సేవలందిస్తున్న వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉత్తమ మహిళలకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే పురస్కారాలు అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.సుధారాణి,హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్, ఎంవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ డి.రజిత, జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్యవేదిక మీరా సంఘమిత్ర,పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, బహుజన సాహితీవేత్త జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ లు హాజరయ్యారు.వారి చేతుల మీదుగా సన్మానాలు చేసి పురస్కారం అందజేశారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం స్వరూప, మాచిన్ పల్లి ఆశ వర్కర్ స్వప్న, హైదరాబాద్ బర్కత్ పుర స్టాఫ్ నర్స్ సుజాతలకు సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళ పురస్కారం అందజేసి, ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు మేము చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ సత్కారం, పురస్కారం అందజేసిన డిబిఎఫ్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సత్కారం మరింత బాధ్యత పెంపొందించిందని ఇదే ప్రోత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్, డిపిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శి ఏగొండ స్వామి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి ముహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

– వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 27(ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓటు ఫర్ షుర్ నినాదంతో పట్టణంలో ఎన్నెపల్లి చౌరస్తా నుండి అలంపల్లి చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 5కే రన్ ను జిల్లా ఎస్పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఐ ఓటు ఫర్ షుర్ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్లు, అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటర్ జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలన్నారు. కుల, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్చంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.





జిల్లా ఎస్పి కోటి రెడ్డి మాట్లాడుతూ, ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తునామని, పార్లమెంటు ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటింగ్ పెరిగేలా అందరు ఓటు హక్కు పై అవగాహన కలిపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఓటు అమూల్యమైనదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా మే 13 వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపిలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని, డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏంఎ సత్తార్, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటిని ఆదా చేద్దాం భావితరాలకు అందిద్దాం...

ప్రతి ఒక్కరూ త్రాగు నీటిని సంరక్షించుకోవాలి..
– మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి, మార్చి 27 : (ప్రజా జ్యోతి) మంచినీరు ఎంతో విలువైనది అలాంటి మంచినీటిని కొందరు అనవసరంగా వృధా చేస్తున్నారని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. రోజురోజుకు జనాభా పెరుగుతుంది, దానికి తోడు సరైన సమయంలో వర్షాలు పడక భూగర్భ జలాలు తగ్గుకున్నాయని అన్నారు. ఇప్పటికే ఎండాకాలం ప్రారంభమైందున ఇలాంటి సమయంలో మనం ప్రతి నీటి బొట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పట్టణంలో కొందరు త్రాగునీటి కోసం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీటితో ఇండ్లు, కార్లు కడుగుతూ వృధా చేస్తున్నారని, ఇది ఎంత నిర్లక్ష్యం ఒక్కసారి మీరే ఆలోచించండి అని కోరారు. అలాగే సొంత బోరు మోటర్ ల ద్వారా వచ్చే నీటిని కూడా ఇష్టానుసారంగా వృధా చేయరాదని కోరారు. కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరు లాంటి ప్రాంతాలలో నీరు దొరక్క అక్కడ ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితి మన దగ్గర కూడా సంభవిస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని, భవిష్యత్ తరాలకు మంచి నీరు అందించే బాధ్యత మనదే కాబట్టి దయచేసి నీటిని వృధా చేయకండి అని అన్నారు.



## ప్రజలకు మేలు జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సి ఉంది

- మహిళాభివృద్ధి చెందాలన్నదే నరేంద్ర మోడీ లక్ష్యం
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి డాక్టర్ సంగీతారెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,మార్చి27(ప్రజా జ్యోతి): ప్రజలకు మేలు జరగాలి మహిళలు అభివృద్ధి చెందాలన్నదే బీజేపీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్






రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి తెలిపారు. వికారాబాద్ లోని ఓల్డ్ గుంజ్ ప్రాంతంలో ఉన్న రుద్రమదేవి సంస్థలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే ఫ్యామిలీ బలంగా ఉంటుందన్నారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముద్రా పథకం ద్వారా మహిళలకు రుణాలు ఇస్తున్నారన్నారు. వృత్తి నైపుణ్యంలో శిక్షణ కూడా ఇస్తున్నట్లు చెప్పారు.
ప్రజలకు మేలు జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వికారాబాద్ శాటిలైట్ టౌన్ అనే మాట ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్న మాట అన్నారు. దీని కోసం ఇప్పటికే ప్రపోజల్ కూడా పెట్టారన్నారు. ఇది నిజం కావాలంటే అభివృద్ధి ఒకవైపు, కనెక్టివిటీ ఇంకోవైపు జరగాలన్నారు. అప్పుడు ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని చెప్పారు. ఈ వృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమ సంస్థ కోఆర్డినేటర్ రాణి రుద్రమ, జే కే యం ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాములు, బిజెపి నాయకులు కొండా వీరారెడ్డి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ ప్రతినిధి,మార్చి 27(ప్రజా జ్యోతి): జిల్లాలో దాన్యం కొనుగోలు చేయుటకు కొనుగోలు సెంటర్లు ప్రారంభించడానికి పక్కా ప్రణాళిక సిద్ధం





చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) లింగ్యా నాయక్ అన్నారు. బుధవారము అదనపు కలెక్టర్ చాంబర్ లో మిల్లర్ లు, అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అమ్నారు. ఐకెపి ఆధ్వర్యంలో 27, పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 61, డి సి ఏం ఎస్ ఆద్వర్యం లో 27, ఏ ఏం సి ఆద్వర్యం లో 03 , ఇతరములు 04, మొత్తం (122) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రబీ 23-2024 సవత్సరం 1,90,350 మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందన్నారు. అట్టి కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్ , గన్నిబ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. సమావేశం లో పి డి డి ఆర్ డి ఏ శ్రీనివాస్ , జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగా పాణి , వ్యవసాయ అధికారి గోపాల్, శ్యాం రెడ్డి, జిల్లా సివిల్ సప్లై రాజేశ్వర్ , సుగునా బాయి, ప్రసిడెంట్ బాలేశ్వర్ గుప్తా , ప్రసిడెంట్ శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :: ప్రజలు త్రాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.
బుధవారం కొడంగల్ నియోజకవర్గం పరిధిలో త్రాగునీటి



సరఫరా పై మిషన్ భగీరథ అధికారులతో కడ ప్రత్యేక అధికారి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా పై, బోర్ వెల్స్, చేతి పంపులపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే శనివారం లోపు మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించినట్లయితే అట్టి అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా నీటిని సమృద్ధిగా అందించే విధంగా కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ, పంచాయత్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాసు, నాగేశ్వరరావు, తహసిల్దార్ విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోయిన బోర్లను బాగు చేయరా ?

- గత రెండు సంవత్సరాలనుండి నీటికి కటకట
- ఎన్ని సార్లు పిర్యాదు చేసినా చర్యలు సూన్యం
గుండు గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి,మార్చ్27(ప్రజాజ్యోతి): మియాపూర్ డివిజన్ మక్త గ్రామస్థులకు నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బోర్లు పాడై పోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, వాటిని బాగు చేయాలని గ్రామస్తులు ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదులు చేస్తున్నప్పటికి అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల చందానగర్ సర్కిల్ లోని మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ గ్రామం లో గ్రామస్తుల అవసరాల కోసం గ్రామం కూడలి వద్ద ఒకటి, స్మశానం వైపు మరొకటి రెండు బోర్లు వేసి నీటి అవసరాలు తీర్చారు. కానీ అవి రెండు కూడా రెండు సంవత్సరాలనుండి పని చేయడం లేధు. పాడై పోవడం తో పాటు, వాటికీ విద్యుత్ కనెక్షన్ కూడా లేకపోవడం తో అవి వృధా గా ఉన్నాయి. ధీంతో గ్రామం లో అరకొర నీటి వసతి తో గ్రామస్తులు కాలం వెళ్ళదీస్తున్నారు. వీటి విషయమై గ్రామస్తులు పలుమార్లు అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్లగా వారు వచ్చి పరిశీలించి వెళుతున్నారే తప్పా బాగు చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని వారు కోరుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీళ్ల సరిపోవడం లేదని, కొందరి ఇళ్లల్లో ఉన్న బోర్ల లోను ఉండే నీరు కూడా సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లను బాగు చేసి నీటి సరఫరాను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.



అధికారులు స్పందించాలి – గుండె గణేష్ ముదిరాజ్ మక్త గ్రామం లో నెలకొన్న నీటి ఎద్దటి పై అధికారులు స్పందించాలని గ్రామస్తుడు, బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గతం లో రెండు బోర్లు బాగా పని చేసేవని, వాటి ద్వారా గ్రామస్తుల%శీ%దరికి సరిపడా నీరు సరఫరా అయ్యేదని తెలిపారు. అవి పాడైనప్పటినుండి గ్రామస్తులకు నీటి తిప్పలు పెరిగాయన్నారు. బోర్లు చేసి పోవడం తో వాటికున్న విద్యుత్ కనెక్షన్ లేధు, మోటార్లు లేవని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులకు పలు మార్లు పిర్యాదు చేయగా వారు వచ్చి చూసి వెళ్లారు తప్పా, మరమ్మత్తులు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లను బాగు చేసి నీటి సరఫరా చేసి గ్రామస్తుల ఇబ్బందులు తీర్చాలని అయన కోరారు.

## ఎమ్మెల్సీగా "మన్నే జీవన్ రెడ్డి" గెలుపు ఖాయం

పారిశ్రామికవేత్తగా అందరి అభిమానం చూరగొన్న నాయకుడు
జీవన్ రెడ్డి గెలుపుతో మహబూబ్ నగర్ జిల్లాకు ప్రయోజనం
బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ఉన్న వ్యత్యాసాలతో పోల్చుకుని ఓట్లు వేయండి

నందిగామ, మార్చి 27(ప్రజాజ్యోతి): రేపు జరగబోయే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని పిసిసి సభ్యులు మహ్మద్ అలీ ఖాన్ బాబర్, ఐ.న్.టి.యు.సి రాష్ట్ర నాయకులు రఘు, ఫరూక్ నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజ్ గౌడ్, సీనియర్ నేత చెంది తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ప్రజాప్రతినిధుల నుండి భారీ స్పందన లభిస్తుందని అన్నారు. ఒక కార్మికుడిగా తన జీవన ప్రయాణాన్ని ప్రారంభించి నేడు పారిశ్రామికవేత్తగా ఎదిగి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి గెలుపుతో పాలమూరు పారిశ్రామిక ప్రగతి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉందని ఈ పోటీలో జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని వారు అన్నారు. ఎంతో సాధారణ స్వభావికం గల నాయకుడు తమ అభ్యర్థి జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి, నవీన్ రెడ్డికి పోల్చుకుంటే ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఇరువురి మధ్య ఉంటుందని దీనిని స్థానిక ప్రజాప్రతినిధులు గ్రహించాలని అన్నారు. పాలమూరు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నవీన్ రెడ్డి గురించి పెద్దగా తెలియదని ఆయన గ్రామానికి వచ్చి ఇక్కడ పరిస్థితులు పరిశీలిస్తే ఏ అభ్యర్థి ఎలాంటివాడు అర్థమవుతుందని పిలుపునిచ్చారు. భూముల అన్యాక్రాంతం తదితర వివాదాస్పద అంశాలను



కాంగ్రెస్ నాయకులు ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆత్మగౌరవంతో ఓటు వేయాలని కోరుతున్న నవీన్ రెడ్డి తన ఆత్మపై ఎంత గౌరవం ఉందో వారి ఊరికి వచ్చి చూడాలని ఈ సందర్భంగా కోరారు. మీడియా సమావేశంలో అగ్గనూరు బసవమప్ప, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు రాంచరణ్ జన్మదిన వేడుకలు

– పాల్గొన్న జనసేన కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) : మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ 39వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో అఖిల భారత రామ్ చరణ్ యువత అరవింద్ చెర్రీ , సందీప్ ధనపాల



ఆధ్వర్యంలో రక్త దానం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడమంటే ప్రాణం దానం చేయడమేనని, నేటి యువత మానవతా దృక్పథంతో సమాజంలో సేవా కార్యక్రమాలలో పాల్గొనడం గర్వించదగ్గ విషయమని, ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కొరకు రక్తదానమనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చిన మెగాస్టార్ చిరంజీవి, చిరంజీవి బ్లడ్ బ్యాంకు ద్వార దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మెగా అభిమానులను ప్రోత్సహిస్తున్న ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ రాంబాబు, భుట్టో రాంబాబు మరియు కొల్లా శంకర్, పి.సుభాష్, షణ్ముఖ, నూతి రాంబాబు, పులగం సుబ్బు, మధుసూధన్ రెడ్డి, సుధాకర్, నవీన్, అంజి, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలయ పునః నిర్మాణ పనులను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలనీలో ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, దుర్గమాత ఆలయ పునః నిర్మాణ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రసన్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో బుధవారం దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ఆలయానికి తన



వంతు సహకారం అందిస్తాని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటసేనా రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ కౌన్సిలర్

షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆద్వర్యంలో చేరిక

నందిగామ, మార్చి 27(ప్రజాజ్యోతి): ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బుదవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల 5వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి దిలీప్ చంద్ర కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో బాబర్ అలీ ఖాన్, రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజు, తదితరులు ఉన్నారు.



## గత పాలకుల వైఫల్యమే కరువు కారణం



**ఇల్లంతకుంట మార్చి 27 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రోజున టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు మాట్లాడుతూ కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని అన్నారు. ఈ కరువుకు కారణం గత పాలననే ప్రాజెక్టుల గత ఏడాది మార్చి ఫోటో, ఇప్పటి ఫోటో చూపిస్తున్నారు. ఎన్నికల ముందు మీరే పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయా గుండెమీద చెయ్యేసి చెప్పండి.. మేటిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులు బాగుండి. ఈ రోజు వాటిలో నీళ్లుంటే ఈ ఈరోజు కరువు వచ్చేదా మీ కమీషన్ల కక్కుర్తితో లక్షకోట్ల ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయి..గత సెప్టెంబర్ నుండి వర్షాలు లేవు మా గ్రామాలకు 25వేల ఎకరాలకు నీళ్లు అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా ఇస్తామని ఇవ్వలేదని అని అన్నారు.రంగనాయక్ సాగర్ నీటితో మా పొలాలను తడిపి పచ్చదనం తెస్తా అని చెప్పి ఎన్ని సంవత్సరాల నుండి మభ్యపెట్టారో తెలియదా? అప్పుడు మీ దొరలకు గులాం గిరి చేయడమే.. నేడు కూడా ఆ దొరల మాటలు వల్లెవేసే బానిసలుగానే ఉన్నాయి మీ చేష్టలు.. ప్రాజెక్టుల విధ్వంస కారకులు మీరే.. ఆర్థిక విధ్వంస కారకులు మీరే మీరు చేసిన విధ్వంసం సరిపెట్టడానికి, పాలనను గాడిలో పెట్టడానికి సమయం పడుతుంది.. త్వరలో మీదాక వస్తుంది తొందరపడొద్దు.. ప్రజలను మభ్యపెట్టడానికి తప్పుదోవపడుతున్నారు.. అబద్ధాలు నిజాలుగా, నిజాలు అబద్ధులుగా మలిచి రక్తికట్టిస్తున్నారు.. ఇకనైనా ప్రజలకు నిజాలు చెప్పండి.. గౌరవం అయిన దక్కుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగు లింగం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ రాజేశం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జమాల్ కందికట్కూర్ మాజీ ఎంపిటీసీ యాస తిరుపతి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్ మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు తట్ల వీరేశం బాబు వెంకటేశం దాసు మధు తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు
## తడి ఆరిపోకుండ చివరి వరకు నీరు అందిస్తాం

– ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్, మార్చి 27 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రబీ సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ లో ప్రణాళికలు రూపొందించకుండ ఎస్ఆర్ఎస్పీ నీటినీ తరలించడంతో సాగునీటి సమస్య తలెత్తిందని అన్నారు. ఎస్ఆర్ఎస్పి నుండి 10 టీఎంసీల నీరు తరలించడంతో సమస్య తలెత్తిందని అన్నారు. సాగునీటి సమస్యకు నైతికంగా బీఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు తడి ఆరిపోకుండా చివరి వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నీరు విడుదల చేస్తోందని తెలిపారు. రైతుల్లో ఆందోళన చెందేలా హరీష్ రావు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని 2023 జనవరితో పోల్చితే 2024 జనవరిలో 10–20 మిలియన్ల విద్యుత్ అధికంగా వినియోగం పెరిగిందని అన్నారు. గత ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పులపై వడ్డీ రాయితీ పూర్తిగా ఎత్తివేసిందని అన్నారు. పంట రుణాలకు సంబంధించి రైతులపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దని రైతులు చెల్లించవలసిన రుణాలకు ప్రభుత్వం పూచీకత్తుగా ఉంటు రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతామని తెలిపారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం రైతులు పంట రుణాల చెల్లింపులపై రైతులు ఆందోళన చెందవద్దు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని పంటల బీమా పథకం అమల్లోకి తీసుకురావడంతో పాటు రైతులు చెలించాల్సిన ప్రీమియం సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. మెట్ పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీ అమ్మకానికి 51 శాతం పెట్టింది టీడీపీ బిజెపి మిత్ర పక్షం చక్కెర ఫ్యాక్టరీనీ బిజెపి ఎంపి గోకరాజు గంగరాజు కొనుగోలు చేశారు. ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా మూతపడింది . ప్రతి శాసన సభ సమావేశంలో చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తిన అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న కాలంలో సారంగాపూర్ చక్కెర కర్మాగారం మూతబడిందని గుర్తు చేశారు. ఎవరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారో రైతులకు ఏ పార్టీ ఎం చేసింది అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీగా చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని శ్రీధర్ బాబు చైర్మన్ గా కమిటీ వేసినం కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ ఐదేళ్లలో ఏమీ చేయని అరవింద్ మరో సారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం చేయించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## చంద్రంపేట కాంగ్రెస్ కమిటీ నియామకం



**సిరిసిల్ల, మార్చి 27, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పరిధిలోని చంద్రంపేట 12వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, వార్డు ఇంచార్జీ గోనె ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నూనె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కత్తెరపాక ఎల్లయ్య, సుంకోజు రాజు, ప్రధాన కార్యదర్శిగా కోడం నాగభూషణం, కార్యదర్శులుగా ఎర్ర నర్సయ్య, సుల్తాన్ బాలరాజు, సహాయ కార్యదర్శిగా కోలాకానీ ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా మచ్చ ఎల్లయ్య, కోశాధికారిగా శ్రీరామ్ లచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎల్లంకి ప్రసాద్, ఆర్ముఖం వెంకటేశం, కత్తెరపాక రాజు, నర్మేట లక్ష్మణ్, మ్యాన పద్మనాభం ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మ్యాన సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తడక వెంకటేశం, చేనేత సెల్ పట్టణ అధ్యక్షులు గుడిసెట్టి బాలరాజు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి కలీం, బీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పునీటి రవి, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు నర్మెట శంకర్, వేముల రాములు, మ్యాన రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాల్వశ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 27:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన సిరికొండ పోచాలు ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడుగా జన వీణ సదయ్య మంగళవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు వీరి వెంట మాజీ ఎంపీటీసీ పోచాలసదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పిఎఫ్‌తో ఉద్యోగులకు భద్రత

**ప్రజా జ్యోతి / హుజురాబాద్ :** ఏ రంగంలో పనిచేసే ఉద్యోగులైనా సరే పిఎఫ్ చెల్లిస్తే ఉద్యోగులకు భద్రత ఉంటుందని ఈపీఎఫ్ నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని పరకాల క్రాస్ వద్ద కల నాగార్జున డైరీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిఎఫ్ చెల్లించడం వల్ల ఒక ఉద్యోగి పిఎఫ్ ఎంత చెల్లిస్తారో సంస్థ కూడా తిరిగి అంతే చెల్లిస్తుందని దీనివల్ల ఉద్యోగికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరుసగా పది సంవత్సరాలు పీఎఫ్ చెల్లిస్తే వారికి భవిష్యత్తులో పెన్షన్ కూడా వస్తుందని అన్నారు. పిఎఫ్ చెల్లిస్తున్న ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన లేక సాధారణంగా మరణించిన రెండు లక్షల నుంచి 7 లక్షల 50వేల వరకు బీమా కూడా ఉంటుందన్నారు. పిఎఫ్ చెల్లింపుదారులకు లోన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, మూడు సంవత్సరాలు వరుసగా చెల్లిస్తే చాలా



ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం నాగార్జున డైరీ లోని ఉద్యోగులు పిఎఫ్ చెల్లించడానికి అంగీకరించడంతో వారికి తోడ్పాటును అందిస్తూ నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తో పాటు డైరెక్టర్ గణేష్ రావు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ సిబ్బంది శ్రీనివాస్ శ్రీకాంత్, నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ తో పాటు డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల పని వేళలల్లో మార్పులు చేయండి

– సింగరేణి ఆర్జీవన్ జీఎంకు ఐఎఫ్‌టీయు వినతి



**గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి)** ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న విజ్ఞప్తి చేశారు. బుధవారం యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఆర్ జీవన్ జీఎం కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల వడదెబ్బలకు గురి అవుతున్నారని వాపోయారు. సివిక్, సివిల్ తదితర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎండల వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. వీరికి సరైన వైద్యం అందించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని వినతి పత్రంలో ఆరోపించారు.ప్రతి సంవత్సరం కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు యాజమాన్యం వేసవి కాలం పని వేళలు మార్పులు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సానుకూలంగా స్పందించి పనివేళలలో వెంటనే మార్పులు చేయాలని, కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యా బారిన పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో సింగరేణి యాజమాన్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వడదెబ్బ బారిన పడకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని, మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్స్, టవల్స్ తదితర మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్,ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఎస్ సి సి డబ్ల్యూ ఆర్ జి వన్ డివిజన్ నాయకులు సాయి,కే మల్లేశ్, శేఖర్ ఉన్నారు.

## మాదిగలకే ఎంపీ టికెట్ కేటాయించాలి

– పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పునరాలోచన చేయ్యాలి
– లేకుంటే ఉద్యమంతోనే తాడో పేడో తెల్చుకుంటాం
– మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 27:** పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ పార్టీ మార్చి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ (సన్ని) డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మాదిగ దండోరా, మాదిగ జేఏసీ, మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఈ నెల 28 న తలపెట్టిన చలో ఏఐసిసి ఆఫీస్, న్యూ ఢిల్లీ ప్రోగ్రాం కు పెద్దపల్లి జిల్లా నుండి మాదిగ సంఘాల నాయకులు మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ (సన్ని) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తూ కేవలం ఒకే కుటుంబానికి చెందిన వారికి రాజకీయంగా అవకాశాలు ఇవ్వడమంటే యావత్తు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చారని అలాంటి మాదిగలను నేడు రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని అన్నారు. తాడో పేడో తేల్చుకోవడానికి ఢిల్లీ కి బయలు దేరామని ఏఐసిసి కార్యాలయం ముందు మాయొక్క గొంతును వినిపిస్తామని తప్ప కుండా అభ్యర్థిని మార్చే వరకు మాపోరాటం ఆగదని బొంకూరి సురేందర్ సన్ని హెచ్చరించారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తే మట్టెలు వితరణ





**ముస్తాబాద్ మార్చి 27(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో మద్దికుంట లత పోషయ్యల కూతురు పద్మ వివాహం 30వ తేదీన ఉన్నందున మంగళవారం రోజు వారి ఇంటికి వెళ్లి పుస్తె-మట్టెలును అందించిన ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు.ఈ పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు అందించిన మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తడెపు ఎల్లం, కొమ్మటి రాజమల్లు, లక్ష్మణ్ గుప్తా,పోతారం సతీష్,బాల కొమురయ్య, భారత్,శ్రీకాంత్, లింగం, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ బద్దీపడిగే నందు తదితరులు అందించారు. ఎంపీపీ జనగామ శరత్ రావు మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ బూటకపు మాటలను,
## బీజేపీ మత చిచ్చు మాటలను నమ్మకండి

– మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ మార్చి 27(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ సర్కార్ చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడు తున్నాయని దానివల్ల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనుగడ ఉండదేమో అని కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇవ్వట్లేదు అంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏరియల్ వ్యూ అంటూ హెలికాప్టర్ లో తిరగడం తప్ప రైతులకు నష్టపరిహారం అందించిన పాపాన పోలేదు అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వడగళ్ల వానకు పంటలు నష్టపోయాయి అని తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే ఎంత మేరకు పంట నష్టపోయిందో సర్వే చేపించి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తాము అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుంది మా ప్రభుత్వం అన్నారు.ప్రజలారా దయచేసి బీఆర్ఎస్ బూటకపు మాటలను,బిజెపి మత చిచ్చు మాటలను నమ్మకండి 100 రోజుల ప్రజాపాలనను చూసి మీ విలువైన ఓటును వినియోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్ చీకోడు, మోర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు, కొప్పు రమేష్, కుమార్, సీనియర్ నాయకులు వెల్ముల రాంరెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి,మాదాసు అనిల్, కరుణాకర్,వేణురావు,శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి



**ముస్తాబాద్ మార్చి 27(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామానికి చెందిన పోతుగల్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు వివాహం సిద్దిపేటలోని తాడూరి బాలగౌడ్ గార్డెన్ లో బుధవారం రోజు జరిగింది. బిఆర్ఎస్ నాయకులు కస్తూరి శ్రీనివాస్ రెడ్డి సోదరుడి వివాహం బూరుగుపల్లి లావణ్య గార్డెన్ లో జరుగగా ఇట్టి వివాహాలకు హాజరై నూతన వధూవరులను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,మాజీ సర్పంచులు దమ్మ రవీందర్ రెడ్డి,కృష్ణ,బైరి శ్రీనివాస్, శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి వెంకటస్వామి మరియు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 31న పెద్దంపేటలో సదస్సు



**గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి)** అంతర్గాం మండల పెద్దంపేట గ్రామం భగత్ సింగ్ భవన్ ఈ నెల 31న ఫాసిజానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు పీఎల్ వై రాష్ట్ర నాయకులు ఆరు మూల తిరుపతి, జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ తెలిపారు.బుధవారం గోదావరిఖని ఐ ఎఫ్ టీయు కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం(పీఎల్ వై) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫ్యాసిజం పెరిగిపోతుందని, ప్రశ్నించే గొంతులను ఉప చట్టాల కింద నిర్బంధిస్తూ జైల్ లో పెడుతున్నారని మండి పడ్డారు .అడుగడుగునా అణచివేత, అనేకమంది మేధావులపై దాడులు నిర్వహిస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి యువతకు ఎలాంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని విమర్శించారు.హిందు మతం పేరుతో, రాముడి పేరుతో మందిరాలు నిర్మిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మరోసారి అధికారంలోకి రావాలని నరేంద్ర మోడీ తహ తహ లాడుతున్నారని ఆక్షేపించారు.గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. సంవత్సరానికి కోటీ ఉద్యోగాల మాట ఏమైందని ప్రశ్నించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసీజానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు .పెద్దంపేట గ్రామంలోని భగత్ సింగ్ భవన్ లో ప్యాసిజానికి వ్యతిరేకంగా జరిగే సదస్సులో యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు ఈదునూరి బాబు, సమ్మెట తిరుపతి, టి బాలకృష్ణ, దూలం సతీష్, కాంపెల్లి మల్లేశం, సంతోష్ వెంకటేష్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి అభినందించిన కొమిరెడ్డి సోదరులు



**మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 27 ( ప్రజా జ్యోతి) :** ముత్యంపేట నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించడంలో భాగంగా ప్రభుత్వం జరుపుతున్న కసరత్తుపై ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు సెక్రటేరియట్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చక్కర పరిశ్రమనుతెరిపించడంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా ఈ సంవత్సరం చివరి వరకు తెరిపించి తీరుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరగా సానుకూలంగా స్పందించారని కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు. కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, పార్టీ కార్యకర్తలు న్యాయ సలహాల కోసం తమను సంప్రదించాలని ఈ సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్ కోరారు. వారితో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి

ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి: ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గౌరిశెట్టి కృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించారు.
ఈ సందర్భంగా గౌరీశెట్టి కృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ పార్టీ ఆదేశాలను అనుసరించి కాంగ్రెస్




పార్టీ పిలుపు మేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తానని తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాననన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరు దయాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదుమూరు కోటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన గౌరిశెట్టి కృష్ణను కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ఆర్యవైశ్య, పట్టణ పుర ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు, అభినందించారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోటీ...!

### -నేడే ఎన్నికలు

ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు ఈనెల 28న జరగనున్న ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు త్రిముఖ పోటీ



నెలకొంది. పెద్దూరి వెంకట నరసయ్య, పసుపులేటి యాకయ్య, భూక్య రవికుమార్ నాయక్ లు అధ్యక్ష పదవి అభ్యర్థుల రేసులో ఉన్నారు. కాగా ఇప్పటికే ఒక ఉపాధ్యక్ష స్థానం పెండింగ్ లో ఉండడం జరిగింది. ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా కీర్తి కార్తిక్, కోశాధికారిగా చినుముల నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను ఎన్నికల అధికారి మామిడి సత్య ప్రకాష్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం కావడంతో బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదులు ఎవరిని ఆదరిస్తారో తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారితో పాటు సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లా రాంబాబు కుటుంబానికి డ్రైవర్లు నగదు సహాయం

బూర్గంపాడు, మార్చి 27, ప్రజాజ్యోతి:
మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు వయస్సు 35 సంవత్సరాలు,ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు కలరు (మొదటి పాప సరిష్మ 9వ తరగతి, రెండవ పాప హరిణి 6వ తరగతి చదువుతున్నారు) వీరిది చాలా నిరుపేద కుటుంబం అయినప్పటికీ దేవుడిచ్చిన కాళ్లు,రెక్కలను ఆయుధంగా మలుచుకొని లారీడ్రైవర్ గా జీవనోపాధి సాగిస్తూ భార్య,పిల్లల ఆలనా పాలన



చూసుకునేవాడు విధి ఈ కుటుంబాన్ని ఉరితాడు రూపంలో చిన్నాభిన్నం చేసింది కొంతకాలంగా కుటుంబంలో తరచుగా భార్య భర్తల మధ్య గొడవలు రావడం సహించలేక బలవన్మరణానికి పాల్పడి అనంత లోకానికి వెళ్లిపోయాడు ఈ మరణ వార్త తెలుసుకున్న లారీ డ్రైవర్లు చేయి చేయి కలిపి వారికి వచ్చే నెల వారి జీతంలో నుంచి కొంతమంది 25 వేల రూపాయల నగదును కూడబెట్టి మృతుని కుమార్తెకు ఆర్థికంగా సహాయం చేసి డ్రైవర్ల ఐక్యతను చాటారు.

## కార్మికుల పని వేళలు మార్చాలి

ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్మికుల పని వేళలు మార్చాలని టిపియం డబ్ల్యూయు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కోరారు. బుధవారం



మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడిమీ వల్ల వడదెబ్బలకు గురి అవుతారన్నారు. నిత్యం ఎండలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి సంవత్సరం యూనియన్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు వేసవికాలం పని వేళలు మార్చుతూ వస్తున్నారని గుర్తు చేశారు. ఈ సంవత్సరంలో సైతం పనివేళలు వెంటనే మార్చి కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయని కృష్ణ వెంకన్న, వేణు, ఉమా, దుర్గా, అరుణ, వరలక్ష్మి, రామచంద్రయ్య, కృష్ణవేణి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 27, ప్రజాజ్యోతి :
వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈ ఈ , డి ఈ లు, పబ్లిక్ హెల్త్ డి ఈ లు,ఎంపీడీవోలు, ఎంపీలు,మరియు స్పెషల్ ఆఫీసర్లతో త్రాగునీరు మరియు పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనీటి ఎద్దటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్,మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బోర్లు, హ్యాండ్, పంపులు మోటార్లు, పైపుల లీకేజీల కు అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని నీటి సరఫరా ప్రాంతాలను ప్రతిరోజు విధిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అవసరం ఉన్న చోట బోర్ వెల్స్ అద్దె ప్రతిపాదికన ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు బల్క్ సప్లై సరిపోనియెడల సప్లై పెంచాలని మిషన్ భగీరథ అధికారులను ఆమె ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ లో ప్రతిపాదించిన పనులను పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి,పూర్తి కావలసినవి, పట్టిక ద్వారా వివరాలను నమోదు చేసి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అన్ని మండలాల్లో ఆకస్మిక



తనిఖీ నిర్వహిస్తానని ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే త్రాగునీటి సరఫరా పై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అధికారులకు ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి: సిఐటియు

మణుగూరు రూరల్, మార్చి 27, ప్రజాజ్యోతి :
27 సెంటర్ ఆఫ్ ట్రేడ యూనియన్ (సిఐటియు) మణుగూరు కమిటీ ఆధ్వర్యంలో. పెట్రోల్ బంకులు. కార్ షోరూమ్ లో. బట్టల షాపుల్లో. పని



చేసిన కార్మికులను.సర్వే చేసి. వారి సమస్యలపై సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా. సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు.మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్కు 1948 కనీస వేతనాలు చట్టం ఆధారంగా కనీస వేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. 2002 మార్చి 31 లో అభ్యంతరాలు. సూచనలు తెలియజేయమని కార్మిక సంఘాలకు జీవోలు పంపారు. సదురు జీవాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరలకు ఆధారంగా పెంచలేదు. ఈ నిర్ణయం కార్మికులు కడుపులు కొట్టి యజమానుల బొజ్జలు నింపే విధంగా ఉన్నది. కార్మికుల కనీస వేతన అవసరాలు కూడా పరిగణంలోకి తీసుకోలేదు కార్మిక సంఘాల డిమాండ్లను పక్కనపెట్టి కనీస వేతనాల సలహా మండలి( 2014 -2023) సూచనలు కూడా పట్టించుకోలేదు యజమాన్యం సంఘాలు తలగ్గినట్టుగా ఉంది. కొత్త సీసాలో పాత సారా మాదిరి పాత జీవులు మూల వేతనానికి పెరిగిన డిఏ పాయింట్లు రేట్లు కలిపి కొత్తగా మూల వేతనాలు నిర్ణయించింది. దీనివల్ల కార్మికుల వేతనాలు ఏమాత్రం పెరగక పోగా పెరిగిన ధరల ప్రకారం చూస్తే ఇంకా బాగా తగ్గాయి. ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆక్ట్రాయిడ్ ఫార్ములా. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నది. పెరిగిన ధరల ఆధారంగా కనీస వేతనం. 26 వేల రూపాయలు తగ్గకుండా నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో. ఎం హేమంతరావు. ప్రసాద్. వినోద్. సాయి కుమార్. హెచ్పి పెట్రోల్ బంకు కార్మికులు. ఇండియన్ పెట్రోల్ బంక్ కార్మికులు. మారుతి సుజుకి కారు. కార్మికులు. హోండా షోరూం కార్మికులు. బట్టల షాప్ పనిచేసే కార్మికులు. మరి కొంతమంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 27 ప్రజా జ్యోతి.
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు.
బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి,



మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యాశాఖ ఇఇ నాగశేషు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## కల్లూరు బస్టాండులో కూలింగ్ మినరల్ వాటర్

### ప్రారంభించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి
### దాత ఆలకుంట నరసింహారావును అభినందించిన డిఎం
### ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి అన్నివేళలా అందుబాటులో మంచినీళ్లు

కల్లూరు మార్చి 27(ప్రజా జ్యోతి):
వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రమును బుధవారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల పాటు చల్లని మినరల్ వాటర్ అందించేందుకు ముందుకు వచ్చిన దాత ఆళ్లకుంట నరసింహారావు ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.మూడు నెలలపాటు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి తన సొంత ఖర్చులతో చల్లని మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని అన్నారు. కల్లూరు ప్రాంతవాసులు ఆర్టీసీ ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతు దాతృత్వాన్ని చాటుకునేందుకు ముందుంటున్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కల్లూరు బస్టాండ్ లో ప్రతి సంవత్సరం ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ అందించడానికి ముందుకు వస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.మూడు నెలల పాటు ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ను అందిస్తున్న దాత ఆళ్లకుంట నరసింహారావు దృశ్యాలువాతో డిపో మేనేజర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యనుమల రుక్మిణి,రాము,ఉస్మాన్,ధారా రంగ,కిషోర్ దత్తు,దామాల సురేష్,భాగం



ప్రభాకర్,నోటి కృష్ణారెడ్డి,బాల,బొడ్డు ప్రసాదు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి అదానపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్.

ఖమ్మం ప్రతినిధి మార్చి 27 ప్రజా జ్యోతి.
ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే



చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సర లక్ష్యాన్ని ప్రభుత్వ సూచించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. లక్ష్యం సాధించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో మొత్తం (223) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో (152),



ఐకెపి ఆధ్వర్యంలో (42) డిసిఎంఎస్ ఆధ్వర్యంలో (30) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితర సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.
ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఎం సివిల్ సప్లై శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసి లో దుమ్ము వెలువడకుండా చర్యలు తీసుకోవాలి

మణుగూరు, మార్చి 27, ప్రజాజ్యోతి
పీకేఓసి-2, ఓసి-4 నందు ఉన్నటివంటి క్రషర్లు వల్ల అధికముగా దుమ్ము వెలువడుతుండటం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, విషయం పైనా ప్రాజెక్ట్ ఆఫీసర్ కు పలుమార్లు వినతి పత్రం అందజేసిన చర్యలు తీసుకోవడం లేదని ఐఎన్టియుసి మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుమ్ము కారణంగా కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసరు కు ఫిర్యాదు చేసిన కొంచెం కూడా




పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. అధికారులకు ఉత్పత్తి పై ఉన్నా శ్రద్ధ కార్మికుల ఆరోగ్యాలపై లేదనీ అన్నారు. ఇప్పటికైనా పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ స్పందించి దుమ్ము కలుష్యం పై చర్యలు తిసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచి సెక్రటరీలు గట్టయ్య యాదవ్, షాబుద్దిన్, ఎస్ రాములు, మస్తాన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజు, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సంతోష్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్ ని అభినందించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

మణుగూరు క్రైమ్, మార్చి 27, ప్రజాజ్యోతి:
ఉత్తమంగా విధులు నిర్వహించిన మణుగూరు టిఎస్పి కానిస్టేబుల్ వినయ్, కానిస్టేబుల్ సత్యనారాయణ ను, డిఎస్పి రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్ బుధవారం అభినందించారు. మణుగూరు



కొండాయిగూడెం లో హెూలీ పండుగ నేపథ్యంలో గోదావరి నదిలో స్నానానికి దిగి మునిగిపోతున్న ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడిన సంఘటనలో టిఎస్-ఎస్పి కానిస్టేబుల్ వినయ్ తో పాటు కానిస్టేబుల్ సత్యనారాయణ లకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి క్యాష్ రివార్డ్ అందజేశారు.

## ఇజిఎస్ పనులపై ఇన్నర్ ఫోరంలో ముగిసిన సోషల్ ఆడిట్

### వర్క్ ఫైల్స్ నిర్వహణలో నిర్లక్ష్యం

కారేపల్లి, మార్చి 27, ప్రజా జ్యోతి:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో 15వ సామాజిక తనిఖీ ఎంపీ ఓ పర్వీన్ కైసర్ అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. 18 గ్రామ పంచాయతీ సంబంధించిన 2022ఏప్రిల్ నుండి 2023 మార్చి నివేదిక మంగళవారం వివరించారు. నాలుగు కోట్ల 82 లక్షల 49 వేల సంబంధించి సామాజిక తనిఖీ బృందం జరిగిన పనుల వివరాలపై నివేదిక రూపొందించారు. ఇందులో వేతనాల కింద నాలుగు కోట్ల 43 లక్షల 39,541 మెటీరియల్ కింద 39 లక్షల పదివేల 156 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది



పంచాయతీలకు సంబంధించి నివేదికలను సమర్పించారు. బుధవారం 23 పంచాయతీలకు సంబంధించి సోషల్ ఆడిట్ నివేదికలను పరిశీలించారు. నిర్వహణ లోపాలను ప్రధానంగా గుర్తించారు. పనుల పర్యవేక్షణ నిర్వహణ రిజిస్టర్లు సక్రమంగా రాయకపోవడానికి సామాజిక బృందం గుర్తించారు. సామాజిక తనిఖీపై డిఆర్డిఓ ఏడి బి శిరీష మాట్లాడుతూ రెండు రోజులుగా నిర్వహించిన సామాజిక తనిఖీ లో 41 పంచాయతీలకు బాధ్యులైన వ్యక్తులకు 60 వేల రూపాయల పెనాల్టీతోపాటు 80 వేల 774 రూపాయలు రికవరికి సిఫారసు చేసినట్లు తెలిపారు. బాధ్యులైన వ్యక్తులకు వారం రోజులలో సంజాయిషీ తెలుపుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ జిల్లా అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఏపీవో పి. అజయ్ కుమార్, ఈసీ సుధీర్, ఈజీఎస్ తనిఖీ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ సబ్ రిజిస్టర్ ఆఫీసులో అక్రమ రిజిస్ట్రేషన్లు..?

-వెంచర్ యొక్క డాక్యుమెంట్స్ లింక్ డాక్యుమెంట్స్ లేకుండానే రిజిస్ట్రేషన్
-అధికారులకు ముడుపులు అందితే ఏదైనా చేయగలరు
-గ్రామపంచాయతీ ఇంటి నెంబర్ ఓనర్ షిప్ అసిస్మెంట్ నంబర్తో ఎన్నో అక్రమాలు రిజిస్ట్రేషన్లు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27.



జిల్లాలో వివిధ గ్రామాల్లో లావణ్ పట్టా భూమిలను భారీగా గ్రామపంచాయతీ ఇంటి నెంబర్ ఓనర్ షిప్ అసెస్మెంట్ నెంబర్తో ఎన్నో ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావడం విశేషం మరియు వెంచర్ యొక్క డాక్యుమెంట్స్ చూడకుండానే సబ్ రిజిస్టర్ అందిన కాడికి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సమాచారం. పేదవారు పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాటు కొని తర్వాత వారు ఇల్లు కట్టుకుందాం అంటే నాన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

## తెలంగాణలో మరో కేసు సంచలనం

మొదటిపేజీ తరువాయి..

పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది.



అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై ఆనాడే నార్సింగి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడింది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం.' అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.

## హైదరాబాద్లో ఎపి ఆఫీసులకు ముగిసిన గడువు

మొదటిపేజీ తరువాయి..

అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అయితే ఖాళీ చేయడమా..? లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్టు సమాచారం. అయితే అ÷-దదె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తుందని తెలుస్తోంది. 2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు ప్రక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయిం చాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరిచింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా.. లేక అద్దె చెల్లిస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది.

## పినరయి విజయన్ కుమార్తెపై ఈడీ కేసు

అక్రమ నగదు చలామణి చట్టం నమోదు

కేరళ,మార్చి27: సార్వత్రిక ఎన్నికల ముందు కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణాపై ఈడీ కేసు నమోదు చేయడం రాజకీయంగా కలకలం రేపుతోంది. పీఎంఎల్ఏ కింద ఈడీ ఈ కేసు నమోదు చేసింది. అలాగే ఇంకొందరిపైనా అక్రమ నగదు చలామణి చట్టం కింద కేసులు నమోదు చేసింది. వీణా విజయన్ చెందిన ఐటీ సంస్థకు ఓ ప్రైవేట్ కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆమెపై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. కొన్ని రోజుల క్రితం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ అంశంపై దృష్టిపెట్టింది. ఈ వ్యవహారంపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. వీణా విజయన్, ఆమె సంస్థతోపాటు ఇంకొందరిపైనా ఈడీ పీఎంఎల్ఏ కింద కేసులు నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ అనే కంపెనీ వీణా విజయన్ కు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు రూ. 1.72 కోట్లు చెల్లింపులు చేసింది. 2018-19 మధ్య అక్రమంగా ఈ లావాదేవీలు జరిగాయని ఐటీ శాఖ గుర్తించింది. ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ ఎలాంటి సేవలు అందించకుండానే కొచ్చిన్ మినరల్స్ ఈ నిధులు మళ్లించినట్లు నిర్ధారించింది. మరోవైపు ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ పై ఎస్ఎఫ్ఐఓ విచారణ జరిపింది. ఈ రెండు సంస్థల మధ్య అక్రమ చెల్లింపులు జరిగాయని తేల్చింది. అయితే ఎస్ఎఫ్ఐఓ దర్యాప్తునకు వ్యతిరేకంగా ఎక్సాలాజిక్ సొల్యూషన్ హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.

# అష్టదిగ్బంధం..!

మొదటిపేజీ తరువాయి..

సమాచారం అని తెలుస్తుంది. ఓ చానల్ ఎండి ఒకవైపు మిస్ యు చేస్తే మరోవైపు పేపర్ ఓనర్ అప్పటి యువరాజు కోసం మరో లైన్ ని వాడకం జారీపారని సమాచారం. అందుకు ప్రభాకర్ రావు బావమరిది అశ్విని రావుతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారని విచారణలో తేలుతుంది. మరో లైన్ లో మన రాష్ట్రం మన పత్రిక అంటూ అప్పటి ప్రభుత్వానికి గుమాస్తా గిరి చేసిన ఓనర్ పాత్ర పై విచారణ జరిపిస్తే మరిన్ని రహస్యాలు చేసిన అరాచకాలు బయటపడే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. సొంత కుటుంబ సభ్యుల భార్యల ఫోన్స్ ట్యాపింగ్ కూడా ఈ బ్రాంచ్ ముందే జరిగాయని దర్యాప్తు అధికారులుఅనుమానిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే శ్రవణ్ రావు లండన్ వెళ్లిపోగా అతను మామతో పాటు మాజీ పోలీస్ అధికారులు ప్రభాకర్ రావు రాధాకృష్ణారావు అమెరికా వెళ్లినట్లు గుర్తించారు. ప్రభాకర్ రావుని విచారిస్తే అప్పటి ముగ్గురు రావులు అప్పటి బీసీ మంత్రి పాత్ర పై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**అమెరికా నుంచి ప్రణీత్ కుటుంబానికి ఫోన్స్..!**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు సస్పెండ్ కాగానే అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయారు. ఆ వెంటనే ఓ న్యూస్ ఛానల్ వ్యక్తితో పాటు మాజీ పోలీసు అధికారి రాధాకృష్ణ అమెరికాకు చెక్కేశారు. అయితే ప్రణీత్ రావు ను నేరుగా కాంటాక్ట్ అయ్యేందుకు అతని తండ్రికి ఫోన్స్ చేస్తున్నారు. ప్రణీత్ తండ్రి కిషన్ రావు గతంలో ఫింగర్ ప్రింట్స్ డిపార్ట్మెంట్లో పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. ఇప్పుడు తమ పేర్లు ఎక్కడ చెబుతారో రెండో బ్రాంచ్ ను టచ్ చేసి విచారిస్తే కుటుంబాలే చిన్నాభిన్నం అవుతాయని సమాచారాన్ని కిషన్ రావు కి ఫోన్ చేసి మాట్లాడుతున్నట్లు సమాచారం.

**బిక్కుబిక్కుమంటున్న అప్పటి సన్నిహితులు..!**

ప్రభుత్వము ఉన్నప్పుడే పైసలు సంపాదించుకోవాలనే అత్యాశ ఇప్పుడు వారి కుటుంబాలను నిద్రలేకుండా చేస్తున్నాయి. దర్యాప్తు సంస్థలు కేసీఆర్ ఆయన పార్టీ నేతలను అష్టదిగ్బంధం చేయనున్నట్లు సమాచారం.
డబ్బులు రియల్ ఎస్టేట్ వాటాలతో చాలామంది నేతలు బాగా సంపాదించారని వారందరిపై దర్యాప్తు సంస్థలు ప్రత్యేక పోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. అంతేకాదు కేసీఆర్ కు దగ్గరగా ఉండే కంపెనీల పైన దృష్టి సాధించినట్లుగా సమాచారం.

## ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే

మొదటిపేజీ తరువాయి..

రఘునందన్ రావు అన్నారు. నేను అనుమానించినట్లుగానే నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారని రుజువైంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కేసీఆర్, రెండో ముద్దాయిగా హరీష్ రావు, మూడో ముద్దాయిగా అప్పటి మెదక్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చి.. ఇప్పటికైనా నిష్పక్ష పాతంగా విచారణ చేయాలని సీఎంరేవంత్ రెడ్డికి, చీఫ్ జస్టిస్ కు విజ్ఞప్తి చేస్తున్నానని రఘునందన్ రావు అన్నారు. గతంలో బేగంపేట్ కోటి రూపాయలు పట్టుబడ్డ కేసులో ప్రస్తుత ఎమ్మెల్యేలు రాజ్ గోపాల్ రెడ్డి, వివేక్ వెంకట్ స్వామిలు కూడా బాధితులే.. ఆకేసు కూడా ముందుకు పోలేదు. వారు కూడా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు రఘునందన్ రావు. అప్పటి డీజీపీ, ట్యాపింగ్ పరికరం కొన్న డీఎస్పీ , పీఏ, కేసీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లను విచారణ చేసి బాధ్యుతలను అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నా అని రఘునందన్ రావు అన్నారు. కోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా విన్నారని చంద్రబాబు కూడా రాజకీయ నాయకులను ట్యాపింగ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి రెండు కోట్ల నగదును తెచ్చారని.. 13 కోట్లు విలువైన బాండ్స్ ను కొనిపించారని



చెప్పారు.. సీజేఐకి ఫిర్యాదు చేయాలని న్యాయమూర్తులను కోరుతున్నానని అన్నారు రఘునందన్ రావు. కర్ణాటక, ఆంధ్రలోని రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై పోలీసులు వెంటనే విచారణ చేయాలని రఘునందన్ రావు కోరారు.

# కేజ్రీవాల్ అరెస్టుపై పారదర్శకంగా విచారణ జరగాలి

మొదటిపేజీ తరువాయి..

విషయంపై మాట్లాడింది. బెర్బేనా బుధవారం ఢిల్లీ సౌత్ బ్లాక్ లోని భారత్ విదేశాంగ శాఖ ఆఫీస్ కు వచ్చారు. 30 నిమిషాలపాటు భారత్ అధికారులు.. బెర్బేనాతో మాట్లాడారు. భారత్ సౌర్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించింది. ప్రజాస్వామ్య దేశాల విషయంలో బాధ్యతతో వ్యవహరించాలని గట్టిగా చెప్పింది. లేదంటే దౌత్య బంధాలు దెబ్బతింటాయని పేర్కొంది. భారత్ లో స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉందని స్పష్టం చేసింది. ఈ విషయాలపై మాట్లాడటం సరికాదని అమెరికాకు భారత్ తేల్చి చెప్పింది. ఇప్పటికే కేజ్రీవాల్ అరెస్ట్ పై జర్మనీ స్పందించింది. అప్పుడు కూడా భారత్ దీటుగా బదులిచ్చింది. భారత్ ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న జర్మనీ.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విషయంలో పారదర్శకంగా విచారణ జరగాలని పేర్కొంది. భారత్ లోని చట్టపరంగా ఉన్న అన్ని మార్గాలను కేజ్రీవాల్ వినియోగించుకోవాలని సూచించింది. భారత్ అంతర్గత వ్యవహారంలో జర్మనీ తలదూర్చడంపై కేంద్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జర్మనీ రాయబారికి నోటీసులు ఇచ్చింది. వివరణ కోరింది. ఇప్పుడు అమెరికాకు అదేరీతిలో బదులిచ్చింది.



## లిక్కర్ కేసులో నిజాలు కేజ్రీవాల్ వెల్లడిస్తారు

భార్య సునీతా కేజ్రీవాల్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి27: ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజీవ్రాల్ తెలిపారు.లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజీవ్రాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజీవ్రాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజీవ్రాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు.మార్చి 28, గురువారం కోర్టులో కేజీవ్రాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజీవ్రాల్ నిజాలను చెబుతారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేజీవ్రాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజీవ్రాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుంటున్నారా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజీవ్రాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజీవ్రాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజీవ్రాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజీవ్రాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

## రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద కన్నుమూత

సంతాపం తెలిపిన ప్రధాని, ప్రముఖులు

కోల్కతా,మార్చి27: రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద మహరాజ్ సాయంత్రం కోల్ కతాలో మరణించారు. ప్రస్తుతం ఆయన వయసు 95. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. కన్నుమూసినట్లు రామకృష్ణ మిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణ కోల్ కతా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ స్మరణానంద కన్నుమూశారు. మంగళవారం బేలూరులో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. స్వామి స్మరణానంద మహరాజ్ 2017లో 16వ రామకృష్ణ మిషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. స్మరణానంద మహరాజ్ మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ %శ% వేదికగా తన సంతాపాన్ని తెలియజేశారు. "రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానంద జీ మహారాజ్ తన జీవితాన్ని ఆధ్యాత్మికత, సేవకు అంకితం చేశారు. అతను లెక్కలేనన్ని హృదయాలు, మనస్సులపై చెరగని ముద్ర వేశారు. అతని కరుణ, జ్ఞానం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. కొన్నేళ్లుగా ఆయనతో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది. నేను 2020లో బేలూర్ మఠాన్ని సందర్శించినప్పుడు నేను అతనితో సంభాషించాను. కొన్ని వారాల క్రితం కోల్కతాలో.. నేను కూడా ఆసుపత్రికి వెళ్లి అతని ఆరోగ్యం గురించి ఆరా తీశాను. బేలూరు మఠంలోని అసంఖ్యాక భక్తులతో నా ఆలోచనలు ఉన్నాయి. ఓం శాంతి" అని మోదీ ట్వీట్ లో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఆయనకు సంతాపం తెలిపారు. "రామకృష్ణ మఠం, మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానందజీ మహారాజ్ మరణించారనే వార్తతో చాలా బాధపడ్డాను.

## లిక్కర్ స్కామ్లో కేజ్రీవాల్కు దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..



ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజీవ్రాల్ పిటిషన్పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజీవ్రాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజీవ్రాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజీవ్రాల్ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజీవ్రాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం కేజీవ్రాల్ స్టేట్మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజీవ్రాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజీవ్రాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.

## ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్..

మొదటిపేజీ తరువాయి..

పరిధిలోని చీపుర్ భట్టి ప్రాంతంలో భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కోబ్రా 210, 205 సీఆర్పీఎఫ్ 229 బెటాలియన్, డీఆర్జీ జవాన్లు భద్రతా దళాల బృందంలో ఉన్నాయి. హతమైన నక్సలైట్ల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనా స్థలంలో ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ , కోబ్రా, సీఆర్పీఎఫ్ అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. హోలీ రోజున నక్సలైట్లు ఈ ప్రాంతంలో ముగ్గురు గ్రామస్థులను చంపారు. ఆ తర్వాత నుంచి భద్రతా దళాలు గాలింపు ముమ్మరం చేశాయి. ఎన్ కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ వివరించారు. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు లభ్యమయ్యాని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. ఛత్తీస్ గఢ్ లో కూడా ఆ రోజు ఓటింగ్ నిర్వహించనున్నారు. ఎన్ కౌంటర్ జరిగిన బీజాపూర్ జిల్లా బస్తర్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంది. ఇక్కడ నక్సల్స్ ప్రభావం ఎక్కువ. ఈ నేపథ్యంలో భద్రతను పటిష్టం చేశారు. యాంటీ నక్సల్ ఆపరేషన్ ను భద్రతా బలగాలు చేపట్టాయి. ఈ క్రమంలో నక్సల్స్ తో ఎదురుకాల్పులు జరిగాయి. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.



## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్రావు లాగర్ రూమ్ నడిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

బృందంతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## దిలీప్ ఘోష్, సుప్రియా శ్రీనాట్లకు షోకాజ్ నోటీసులు

న్యూఢిల్లీ,మార్చి27: కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీ నేత దిలీప్ ఘోష్, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాట్లకు షాకిచ్చింది. మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు గాను దిలీప్ ఘోష్, సుప్రియా శ్రీనాట్లకు ఈసీ షోకాజ్ నోటీసులు అందజేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అటు హిమాచల్ ప్రదేశ్లోని మండి నియోజకవర్గం నుంచి పోటీచేయనున్న సినీ నటి కంగనా రనౌత్పై కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాట్ విమర్శల వర్షం గుప్పించారు. ఇరువురి వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ వ్యాఖ్యలు మర్యాదలేనివిగా ఈసీ పేర్కొంది.ప్రాథమికంగా చూస్తే, వీరి వ్యాఖ్యలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని, ఎన్నికల ప్రచార సమయంలో గౌరవాన్ని కాపాడుకోవాలని రాజకీయ పార్టీలకు ఇచ్చిన సలహాను ఉల్లంఘించాయని కమిషన్ పేర్కొంది. వీరిద్దరూ మార్చి 29 సాయంత్రంలోగా షోకాజ్ నోటీసులపై స్పందించాలని ఈసీ ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఫిర్యాదు చేసిన ఒక రోజు తర్వాత ఘోష్కు నోటీసు వచ్చింది. బర్ధమాన్-దుర్గాపూర్ లోక్సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఘోష్, బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని ఎగతాళి చేశారు. సినీ నటి, బీజేపీ మండి లోక్సభ అభ్యర్థి కంగనా రనౌత్పై సుప్రియా శ్రీనాట్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967